VASANTH KUMAR
Director
Victoria Consultants
Overseas Educational Services
(Australia, Canada, U.K, U.S.A, New Zealand)
: 1-10-3, Ashok Nagar, Hyderabad-20. INDIA
: 91(40) 27628184, 27674037
: victoria.ashoknagar@gmail.com
: //www.victoriaoverseas.com
AAERI QEAC No. E334

PRAJA PRASHNA
# ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక
సంపుటి: 5 సంచిక: 144, పేజీలు - 08
ఆదివారం, నవంబర్ 2, 2025 వెల: 5 రూ/.
హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD

- Host On Your Domain
- Hosting / Admin Panel
- Page Builder / Social Links
- Responsive Design
- Advertisement Spaces
- Search Engine Optimization
- XML Sitemap
- Automatic Software Updates
Publish Your Newspaper/Website Online
Contact Us : 9666136456



## రేవంత్ కేబినెట్‌లో
# ఐదుగురు ఔట్.?
### కొత్తగా శాఖల మార్పు.. ముహూర్తం ఫిక్స్.?

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ మంత్రివర్గంలో భారీ ప్రక్షాళన దిశగా కసరత్తు జరుగుతోంది. ఇప్పటికే మంత్రుల తీరు పైన పార్టీ అధినాయకత్వం పూర్తి సమాచారం సేకరించింది. తాజా విస్తరణలో అజారుద్దీన్ కు మాత్రమే అవకాశం దక్కింది. ఇంకా రెండు బెర్తులు ఖాళీగా ఉన్నాయి. ప్రస్తుత మంత్రుల్లో దాదాపు అయిదుగురిని తప్పించే ఛాన్స్ ఉందని తెలుస్తోంది. ఇక శాఖల్లోనూ భారీ మార్పులు చోటు చేసుకోనున్నాయి. ఇప్పటికే ఈ కసరత్తు ఒక కొలిక్కి వచ్చిందని ముహూర్తం సైతం దాదాపు ఖరారు అయిందని పార్టీ నేతల సమాచారం.తెలంగాణ మంత్రివర్గంలో భారీ మార్పులు జరగటం ఖాయంగా కనిపిస్తోంది. పని తీరు.. వివాదాల కు కారణంగా నిలుస్తున్న మంత్రులను తప్పించి సామాజిక సమీకరణాలను అమలు చేస్తూ ఈ సారి మంత్రివర్గ ప్రక్షాళన దిశగా కసరత్తు జరుగుతోంది. ప్రస్తుతం అజారుద్దీన్ ను మంత్రివర్గంలోకి తీసుకున్నారు. మంత్రి పదవులు ఆశిస్తున్న సీనియర్లు ఇద్దరికి కీలక పదవులు కట్టబెట్టారు. కాగా, జూబ్లీహిల్స్ బై పోల్ తరువాత విస్తరణ చేపట్టాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. డిసెంబర్ 7వ తేదీకి రేవంత్ ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకుంటోంది. ఈ సమయంలోనే భారీ ప్రక్షాళన చేపట్టనుంది. మంత్రుల శాఖల్లోనూ భారీగా మార్పులు తీసుకు రానున్నట్లు తెలుస్తోంది. అయితే, ఈ కసరత్తులో కొత్తగా నియమితులైన నలుగురు మంత్రులకు మినహాయింపు ఉంటుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.ప్రస్తుతం కేబినెట్ లో మరో ఇద్దరికి అవకాశం ఉంది. పునర్ వ్యవస్థీకరణతో మరి కొందరికి అవ కాశం దక్కనుందని చెబుతున్నారు. సీఎంతోపాటు తొలుత ప్రమాణ స్వీకారం చేసిన 11 మంది మంత్రుల పనితీరుపై అధిష్ఠానం ఇప్పటికే సమీక్ష చేసింది. ఆయా శాఖలు, జిల్లా ఇన్‌చార్జి మంత్రులుగా, రాజకీయ నాయకులుగా వ్యవహరించిన తీరును పరిగణనలోకి తీసుకున్న అధిష్ఠానం ఒక్కో మంత్రికి సంబంధించి సమగ్ర నివేదికను రూపొందించింది. వారి ప్రోగ్రెస్ రిపోర్టును పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ అందజేసినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఐదుగురు మంత్రుల పనితీరుపై హైకమాండ్ ఆగ్రహంతో ఉన్నట్లు సమాచారం.

2లో..

## బీజేపీ, జేడీయూ
# ఇన్నేళ్లేం చేశాయి?
### ఎన్డీయే కీలక హామీపై ప్రియాంక గాంధీ ప్రశ్న



పాట్నా (ప్రశ్న న్యూస్) బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో 'ఇండియా' కూటమి విజయం సాధిస్తుందని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, ఎంపీ ప్రియాంక గాంధీ ధీమా వ్యక్తం చేశారు. బీహార్‌లో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించడానికి ముందు ఆమె పాట్నా విమానాశ్రయంలో విలేకరులతో మాట్లాడుతూ, ఎన్డీయే కూటమి ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయలేదని విమర్శించారు. ఎన్డీయే ప్రభుత్వం కోటి ఉద్యోగాల హామీ గురించి మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా, ఇన్నేళ్లు అధికారంలో ఉండి ఎందుకు నెరవేర్చలేదని ఆమె బీజేపీ, జేడీయూలను నిలదీశారు.

### బెగుసరాయ్‌లో తొలి ప్రచార సభలో ప్రియాంక గాంధీ విమర్శలు

ఎన్నికల్లో గెలుపొందేందుకు ఎన్డీయే ప్రభుత్వం

2లో..

## కాశీబుగ్గ ఆలయంలో
# తీవ్ర విషాదం

- తొక్కిసలాట ఘటనలో 9 మంది భక్తులు మృతి, 13 మందికి గాయాలు
- మృతుల కుటుంబాలకు రూ. 15 లక్షల చొప్పున ఆర్థిక సాయం
- గాయపడిన వారికి రూ. 3లక్షల చొప్పున చికిత్స ఖర్చులు
- ఘటనపై ఉన్నతస్థాయి కమిటీతో విచారణకు ఆదేశం



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీలో దిగ్భ్రాంతికర ఘటన చోటు చేసుకుంది. శ్రీకాకుళం జిల్లాలో తొక్కిసలాట సంభవించింది. ఈ ఘటనలు పలువురు భక్తులు దుర్మరణం పాలయ్యారు. పలువురికి తీవ్ర గాయాలయ్యాయి.

2లో..

## జగన్ సృష్టి, చంద్రబాబు సంస్కరణ
### సచివాలయాలకు కొత్త పేరు




**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయానికి సిద్ధం అవుతోంది. రాష్ట్రంలోని సచివాలయ వ్యవస్థ పై జగన్ ముద్ర లేకుండా కీలక అడుగులు వేస్తోంది. సచివాలయాల పేర్లు మార్పు పైన అభిప్రాయ సేకరణ జరుగుతోంది. ప్రభుత్వంలో మరోసారి చర్చించి తుది నిర్ణయం తీసుకోవాలని భావిస్తున్నారు. వార్డు, గ్రామ సచివాలయాలకు కొత్త పేరు ప్రతిపాదించిన చంద్రబాబు ఆ దిశగా అభిప్రాయాలు

2లో..

## గ్యారెంటీ కార్డులు ఇచ్చి అరచేతిలో
# స్వర్గం చూపించారు
### - బీఆర్ఎస్ లోకి కీలక నేతల చేరిక



- జూబ్లీహిల్స్ లో కొత్త లెక్కలు
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని విజ్ఞప్తి
- కాంగ్రెస్ ఇచ్చిన ఒక్క హామీని అమలు చేయలేదని విమర్శ

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** జూబ్లీహిల్స్ ఎన్నికల సమరం రసవత్తరంగా మారుతోంది. ప్రధాన పార్టీల మధ్య పోరు హోరా హోరీగా మారుతోంది. సీఎం రేవంత్ నేరుగా ప్రచారంలోకి దిగారు. బీఆర్ఎస్, బీజేపీని లక్ష్యంగా చేసుకుంటున్నారు. ఇదే సమయంలో బీఆర్ఎస్ వ్యూహం మార్చింది. నియోజకవర్గంలోని ఇతర పార్టీల నేతలను ఆకర్షిస్తోంది. బీజేపీ సైతం టీడీపీ, జనసేన నేతలను ప్రచారంలోకి దించేందుకు సిద్ధం అవుతోంది. దీంతో జూబ్లీహిల్స్ లో కొత్త లెక్కలు తెర మీదకు వస్తున్నాయి. జూబ్లీహిల్స్ లో గెలుపు ఇప్పుడు ప్రధాన పార్టీలకు ప్రతిష్ఠాత్మకంగా మారుతోంది. సీఎం రేవంత్ ఈ ఎన్నిక కోసం స్వయంగా ప్రచారం చేస్తున్నారు.

2లో..

## మరో భారీ ప్రయోగానికి
# సిద్ధమైన ఇస్రో
### - ఈ బాహుబలి రాకెట్ ప్రధాన ఉద్దేశ్యం ఇవే

2లో..

## హైదరాబాద్‌లో
# మరిన్ని పెట్టుబడులు
### - సీఎం రేవంత్ తో కెనడా హైకమిషనర్ భేటీ
### - ఫ్రాన్స్ కాన్సుల్ జనరల్ బృందాలు భేటీ



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కెనడా హైకమిషనర్ క్రిస్టోఫర్ కూటర్, ఫ్రాన్స్ కాన్సుల్ జనరల్ మార్క్ లామీ బృందాలు వేర్వేరుగా సమావేశమయ్యాయి. ఈ సందర్భంగా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని ముఖ్యమంత్రి వారిని ఆహ్వానించారు. కెనడా హైకమిషనర్ క్రిస్టోఫర్ కూటర్ బృందంతో జరిగిన సమావేశంలో ఐటీ, ఫార్మా, ఏరో స్పేస్, డిఫెన్స్, అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగాల్లో కెనడాతో భాగస్వామ్యంపై చర్చించారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కెనడా హైకమిషనర్‌కు వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని ఆయన కోరారు. స్టార్టప్స్, ఎడ్యుకేషన్, అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్స్‌లో పెట్టుబడులకు అవకాశాలను పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఫ్రాన్స్ కాన్సుల్ జనరల్ మార్క్ లామీ బృందంతో జరిగిన సమావేశంలో, భాగ్యనగరంలో అమలవుతున్న ఫ్రాన్స్ ప్రాజెక్టులపై చర్చించారు. నగరంలో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని ముఖ్యమంత్రి వారిని కోరారు. హైదరాబాద్‌లో ఫ్రెంచ్ బ్యూరో కార్యాలయాన్ని మరింత బలోపేతం చేయాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

## హైదరాబాద్ మెట్రో రైలు ప్రయాణికులకు కీలక అప్డేట్
### - ప్రయాణ వేళల్లో కీలక మార్పులు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ మెట్రో రైలు ప్రయాణికులకు బిగ్ అలర్ట్ ఇచ్చింది. మెట్రో రైలు ప్రయాణ వేళల్లో మార్పులు చేర్పులు చేసింది. ఈ మేరకు అధికారిక ప్రకటన విడుదల చేసింది. నవంబర్ 3 నుంచి మెట్రో రైలు ప్రయాణ వేళల్లో మార్పులు చోటు చేసుకున్నాయని హైదరాబాద్ మెట్రో రైలు ఒక ప్రకటన ద్వారా తెలియజేసింది. ఉదయం 6 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు అన్ని టెర్మినళ్లలో, అన్ని రోజుల్లో ప్రయాణ సదుపాయం అందుబాటులో

2లో..

## నితీశ్ కుమార్ మా ముఖ్యమంత్రి అభ్యర్థి
### - బీహార్ లో 160 సీట్లు గెలుస్తామని అమిత్ షా ధీమా



2లో..

# ఢిల్లీ పేరు మార్చండి
### - అమిత్ షా, రేఖా గుప్తాలకు బీజేపీ ఎంపీ లేఖ



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ఢిల్లీ పేరు మార్చాలని కోరుతూ బీజేపీ ఎంపీ ప్రవీణ్ ఖండేల్‌వాలా కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు లేఖ రాశారు. ఢిల్లీ పేరు మార్చాలనే డిమాండ్లు ఈ మధ్య బాగా వినిపిస్తున్నాయి. ఈ నగరం పేరును 'ఇంద్రప్రస్థ'గా మార్చాలని విశ్వహిందూ పరిషత్ ఎప్పటి నుంచో

2లో..

## జూబ్లీహిల్స్‌లో ఓటర్లను
# రేవంత్ రెడ్డి బెదిరిస్తున్నారు
### - ఈసీకి బీజేపీ నేతల ఫిర్యాదు

2లో..



# రేవంత్ కేబినెట్‌లో ఐదుగురు ఔట్.?

పనితీరు మెరుగు పరుచు కోని మంత్రుల స్థానంలో అదే వర్గాలకు చెందిన వారికి అవకాశం ఇవ్వనున్నారు. అదే విధంగా కీలక శాఖలు నిర్వహిస్తున్న కొందరు మంత్రుల నుంచి వాటిని తప్పించి వేరే శాఖలు కేటాయించే అవకాశం ఉంది. పునర్వ్యవస్థీకరణ తర్వాత ఇప్పటికే ఖాళీగా ఉన్న రెండు సీట్లు సహా మరో నలుగు లేదా అయిదుగురికి కొత్తగా అవకాశం దొరకనుందని పార్టీ నేతల సమాచారం. అలాగే ప్రభుత్వ చీఫ్ విప్, ఇతర పదవులనూ భర్తీ చేయనున్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ప్రేమ్‌సాగర్‌రావు, సుదర్శన్ రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి, రామ్మోహన్ రెడ్ వంటి నేతలు మంత్రి పదవి కోసం రేసులో ఉన్నారు. కాగా, వీరిలో ఇద్దరికి తాజాగా పదవులు ఇచ్చారు. దీంతో, వారిద్దరూ రేసు నుంచి తప్పుకొన్నట్లు స్పష్టమైంది. సీఎం, డిప్యూటీ సీఎంలు స్వయంగా సిఫార్సు చేసిన వారికే మంత్రి పదవులు నిరాకరించడం ద్వారా మిగిలిన వారికీ అధిష్ఠానం స్పష్టమైన సంకేతం ఇచ్చిందని ప్రచారం సాగుతోంది. దీంతో మంత్రివర్గ విస్తరణలోనూ హైకమాండ్ నిర్ణయం మేరకే తుది ఎంపిక జరగనుంది.

# బీజేపీ, జేడీయూ ఇన్నేళ్లేం చేశాయి?

విభజన రాజకీయాలకు పాల్పడుతోందని ప్రియాంక గాంధీ ఆరోపించారు. బెగుసరాయ్‌లో తన తొలి ప్రచార సభలో ఆమె మాట్లాడుతూ, బీజేపీ నకిలీ జాతీయవాదాన్ని ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించలేక ఓట్ల చోరీకి పాల్పడుతోందని ధ్వజమెత్తారు. ఓట్ల తొలగింపు అనేది హక్కుల ఉల్లంఘనతో సమానమని ఆమె వ్యాఖ్యానించారు. దేశాభివృద్ధికి బీహార్ ఎంతో తోడ్పడిందని, కానీ రాష్ట్రాభివృద్ధి విషయంలో మాత్రం వెనుకబడి ఉందని ఆమె అన్నారు. బీజేపీ నాయకులు నిత్యం గతం, భవిష్యత్తు గురించే మాట్లాడుతున్నారని, ప్రస్తుతం గురించి మాత్రం మాట్లాడటం లేదని విమర్శించారు. నెహ్రూ, ఇందిరాగాంధీలను విమర్శిస్తున్నారే తప్ప నిరుద్యోగం, వలసల గురించి పట్టించుకోవడం లేదని దుయ్యబట్టారు. విభజన రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. బీహార్‌లో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం లేదని, ప్రతిదీ ఢిల్లీ నుంచి నియంత్రిస్తారని ప్రియాంక గాంధీ అన్నారు. ఎన్డీయే పాలనలో పెద్ద ఎత్తున ప్రైవేటీకరణ జరుగుతోందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కొద్దిమందికే అప్పగించారని ఆరోపించారు.

# కాశీబుగ్గ ఆలయంలో తీవ్ర విషాదం

ప్రాథమికంగా అందిన సమాచారం ప్రకారం 10 మంది మృతి చెందినట్లు తెలుస్తోంది. మృతుల సంఖ్య మరింత పెరగవచ్చనే ఆందోళనలు వ్యక్తమౌతోన్నాయి. జిల్లాలోని కాశీబుగ్గలో వెలిసిన శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో ఈ తొక్కిసలాట ఘటన చోటు చేసుకుంది. చిన్న తిరుపతిగా గుర్తింపు పొందిన ఆలయం ఇది. కార్తీకమాసం, ప్రబోధిని ఏకాదశి పర్వదినం కావడం వల్ల ఈ తెల్లవారు జాము నుంచి భక్తులు పోటెత్తారు. కార్తీక శుద్ధ ఏకాదశి నాడు శ్రీవారిని దర్శించుకోవడానికి తెల్లవారు జాము నుంచే బారులు తీరారు. భక్తుల రద్దీకి అనుగుణంగా సరైన చర్యలు, ఏర్పాట్లు లేకపోవడం వల్ల ఈ దుర్ఘటన సంభవించిందని తెలుస్తోంది. ఈ ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించారు. శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ వెంకటేశ్వర ఆలయంలో తొక్కిసలాట ఘటన కలచివేసిందని అన్నారు. ఈ దురదృష్టకర ఘటనలో భక్తులు మరణించడం అత్యంత విషాదకరమని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గాయాల పాలైన వారికి మేలైన సత్వర చికిత్స అందించాలని అధికారులను ఆదేశించారు. ఘటనా స్థలానికి వెళ్లి సహాయక చర్యలను పర్యవేక్షించాల్సిందిగా స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులను ఆదేశించారు. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. కాలం గడుస్తున్న కొద్దీ భక్తుల రద్దీ అంతకంతకూ పెరిగిపోవడం కనిపించింది. స్వామివారి దర్శనానికి వెళ్లే చోట తోపులాట చోటు చేసుకుంది. క్రమంగా అది పెరిగింది. ఆలయం ఆవరణలో స్టీల్ బ్యారికేడ్ సైతం విరిగిపోయిందంటే.. దీని తీవ్రత ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. నిర్జీవంగా పడివున్న తమ వారిని బతికించుకోవడానికి కుటుంబ సభ్యులు, తోటివాళ్లు, ఆలయ సిబ్బంది ప్రాథమిక సపర్యలు చేశారు. సీపీఆర్ ఇస్తూ కనిపించారు. అయినప్పటికీ– ఎటువంటి ఉపయోగం లేకుండాపోయింది. సంఘటన స్థలం భీతావహంగా మారింది. సమాచారం అందిన వెంటనే పోలీసులు, విపత్తు నిర్వహణ సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. అంబులెన్స్ సైరన్లతో కాశీబుగ్గ పట్టణం మార్మోగిపోయింది. శ్రీవేంకటేశ్వర స్వామివారి ఆలయ ప్రాంగణంలో విషాదకర ఛాయలు అలముకున్నాయి. శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో జరిగిన తొక్కిసలాట ఘటనపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఈ దుర్ఘటనలో 9 మంది భక్తులు మరణించారని, మరో 13 మంది గాయపడ్డారని ప్రభుత్వం ధృవీకరించింది. మృతుల కుటుంబాలకు రూ. 15 లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ. 3లక్షల చొప్పున తక్షణ ఆర్థిక సాయం అందిస్తామని ప్రకటించింది.

# జగన్ సృష్టి, చంద్రబాబు సంస్కరణ

తీసుకుంటున్నారు. దీంతో, ఇప్పుడు ఈ ప్రతిపాదన పైన రాజకీయంగా చర్చ మొదలైంది. ఏపీలో గ్రామ– వార్డు సచివాలయాల కు కొత్త పేరు రానుంది. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న టైం లో రాష్ట్ర వ్యాప్తంగా ప్రతీ గ్రామంలో అదే విధంగా మున్సిపాల్టీల్లో ప్రతీ వార్డులో సచివాలయం ఏర్పాటు చేసారు. అక్కడే అన్ని రకాల పౌర సేవలు అందించే ఏర్పాట్లు చేసారు. దాదాపు 1.50 లక్షల ఉద్యోగులను కొత్తగా నియమించారు. అదే సమయంలో వాలంటీర్ వ్యవస్థను అమలు చేసారు. కాగా, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వాలంటీర్ల వ్యవస్థను తప్పించి సచివాలయాల ఉద్యోగులతోనే పెన్షన్ల పంపిణీ పౌర సేవలు అందిస్తోంది. అయితే, ఇప్పటికీ జగన్ ప్రతీ సందర్భంలో సచివాలయ వ్యవస్థ తాను సృష్టించిన వ్యవస్థగా చెబుతూ వస్తున్నారు. ఇప్పుడు ఈ వ్యవస్థ పేరు మార్చి కొనసాగించేలా ఏపీ ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. అందులో భాగంగా తాజాగా సచివాలయ వ్యవస్థలో మార్పులు, ఉద్యోగులకు జాబ్ ఛార్టర్ ను ఖరారు చేసారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తాజాగా పార్టీ కార్యాలయంలో ముఖ్య నేతలతో సచివాలయాల పేరు మార్పు అంశం పైన చర్చించారు. సచివాలయాలకు స్వర్ణాంధ్ర కేంద్రాలుగా మార్పు చేస్తే ఎలా ఉంటుందనే అభిప్రాయం సేకరించారు. ప్రభుత్వంలోనూ కేబినెట్ లోనూ చర్చించి నిర్ణయం తీసుకోవాలని డిసైడ్ అయ్యారు. 2019 అక్టోబర్ 2న జగన్ హయాంలో ప్రారంభమైన సచివాలయ వ్యవస్థ ఇప్పటికీ అదే పేరుతో కొనసాగుతోంది. వైసీపీ అయితే ఇది గొప్ప పాలనాపరమైన సంస్కరణలుగా చెప్పుకుంటుంది. కూటమి ప్రభుత్వం స్వర్ణాంధ్ర విజన్ 2047 పేరుతో ప్రణాళికలు అమలు చేస్తోంది. ఈ సమయంలో క్షేత్ర స్థాయిలో సచివాలయ వ్యవస్థ కీలకంగా మారుతోంది. సచివాలయ సిబ్బంది ఇప్పటికే ప్రభుత్వ పథకాల అమలులో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. దీంతో ఇప్పుడు ప్రభుత్వం సచివాలయ వ్యవస్థ పేరు మార్పు పైన చేస్తున్న కసరత్తు పైన రాజకీయంగా చర్చ మొదలైంది.

## గ్యారెంటీ కార్డులు ఇచ్చి అరచేతిలో

# స్వర్గం చూపించారు

మంత్రులను భారీ స్థాయిలో మొహరించారు. అటు కేటీఆర్ పూర్తిగా పార్టీ గెలుపు బాధ్యతలను భుజాన వేసుకున్నారు. తండ్రి మరణంతో ప్రచారానికి హరీష్ దూరంగా ఉన్నారు. కేసీఆర్ ఎప్పటికప్పుడు ప్రచార తీరును పర్యవేక్షిస్తూ సర్వే నివేదికల ఆధారంగా సూచనలు చేస్తున్నారు. కాగా తాజాగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో టీడీపీ నుండి బీఆర్ఎస్ పార్టీలోకి చేరికలు జరిగాయి. కేటీఆర్ సమక్షంలో టీడీపీ జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్ నాయుడు, ఇతర టిడిపి నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. సీఎం రేవంత్ ప్రచారంలో భాగంగా చేసిన వ్యాఖ్యలకు కేటీఆర్ కౌంటర్ ఇచ్చారు. ఓటమి భయంతో రేవంత్ రెడ్డి ప్రజలను బెదిరిస్తున్నారని మండి పడ్డారు. రెండేళ్లలోనే రాష్ట్రాన్ని రేవంత్ భ్రష్టు పట్టించారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు అరచేతిలో స్వర్గం చూపించి అధికారంలోకి వచ్చిందని ఎద్దేవా చేశారు. ఆడబిడ్డలకు తులం బంగారం ఇస్తామని చెప్పి ఇప్పుడు ప్రజల మెడలో గొలుసులు కూడా లాక్కుంటోందని సెటైర్లు వేశారు. అటు ఫ్రీ బస్ పేరుతో భార్య డబ్బులను కూడా భర్త నుంచి వసూలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ ఉన్నప్పుడు ఎన్నో పథకాలు అమలయ్యాయని గుర్తు చేశారు. కల్యాణలక్ష్మీ, షాదీముబారక్, కేసీఆర్ కిట్ ఇచ్చారని చెప్పారు. ఆడపిల్ల పుడితే రూ.13వేలు, అబ్బాయి పుడితే రూ.12 వేలు అందించామని వెల్లడించారు. ఇలాంటి ఎన్నో పథకాలను రేవంత్ సర్కార్ బంద్ చేసిందని చెప్పుకొచ్చారు. అసలు కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఎందుకు ఓటేయాలని ప్రశ్నించారు. ముఖ్యమంత్రిగా కేసీఆర్‌ను మళ్లీ తెచ్చుకోవాలంటే జూబ్లీహిల్స్ నుంచే జైత్రయాత్ర ప్రారంభం కావాలని పిలుపునిచ్చారు.

## రామాపురం గ్రామంలో పశువులకు ఉచిత టీకాలు

జడ్చర్ల, : రాష్ట్ర ప్రభుత్వం పశువుల సంరక్షణకు ప్రాధాన్యతనిస్తూ, గాలి కుంటు వ్యాధి నివారణకు ఉచితంగా టీకాలు వేయిస్తోంది. శనివారం జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండలం రామాపురం గ్రామంలో 2వ రోజు 246 పశువులకు టీకాలు వేశారు. ఈ కార్యక్రమం ద్వారా 38 మంది రైతులకు లబ్ధి చేకూరింది. రైతుల ఆర్థిక పరిస్థితి మెరుగుపరచడమే లక్ష్యంగా ఈ చర్యలు చేపడుతున్నట్లు మండల పశువైద్యురాలు డాక్టర్ స్వరూప రాణి తెలిపారు. గ్రామాల్లో పశువైద్య సిబ్బందికి సహకరించి, టీకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

## హైదరాబాద్ మెట్రో రైలు ప్రయాణికులకు

# కీలక అప్డేట్

ఉంటుందని హైదరాబాద్ మెట్రో రైలు సంస్థ స్పష్టమైన ప్రకటన చేసింది.

### ప్రయాణ వేళల్లో మార్పులు గమనించాలి

హైదరాబాద్ మెట్రో రైలు ప్రయాణికులు ఈ ప్రయాణ వేళల్లో మార్పులను గమనించి ప్రయాణించాలని యాజమాన్యం స్పష్టం చేసింది. హైదరాబాద్ మహానగరంలో ట్రాఫిక్ అధికంగా ఉండటం వలన ఉద్యోగులు, విద్యార్థులు మరియు నగరవాసులు మెట్రో రైలు ప్రయాణానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రయాణికుల సౌలభ్యం కోసం హైదరాబాద్ మెట్రో రైలు ప్రయాణ వేళల్లో మార్పులు చేసింది. ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపింది.

### షాకింగ్ నిర్ణయం అంటున్న ప్రయాణికులు

హైదరాబాద్ మెట్రో రైలు తీసుకున్న నిర్ణయం ప్రయాణికులకు బిగ్ షాక్ అనే చెప్పాలి. ఇప్పటి వరకూ సోమవారం నుంచి శుక్రవారం మెట్రో రైళ్లు ఉదయం 6 గంటలకు ప్రారంభమయ్యేవి. లాస్ట్ మెట్రో రైలు 11.45కి ఉండేది. ఈ సౌకర్యం అర్ధరాత్రి వరకూ పనిచేసే ఉద్యోగులకు చాలా ఉపయోగకరంగా ఉండేది. ముఖ్యంగా ఉమెన్ ఎంప్లాయిస్ సేఫ్‌గా తమ గమ్యస్థానాలకు చేరేవారు. శనివారం ఫస్ట్ మెట్రో ఉదయం 6 గంటలకు, లాస్ట్ మెట్రో 11 గంటలకు ఉండేది. ఆదివారం ఉదయం 7 గంటలకు ఫస్ట్ మెట్రో, 11 గంటలకు లాస్ట్ మెట్రో ఉండేది. అయితే నవంబర్ 3వ తేదీ నుంచి అన్ని రోజుల్లోనూ ఉదయం 6 గంటలకు మెట్రో ప్రారంభమవనుండగా ఆఖరి మెట్రో 11 గంటలకు ఉండనుంది. ఈ నిర్ణయం వల్ల అర్ధరాత్రి వరకూ ఆఫీసుల్లో పనిచేసి, మెట్రో ద్వారా గమ్యస్థానాలకు చేరుకునే ఉద్యోగులకు మళ్లీ ప్రయాణకష్టాలు తప్పేలా కనిపించడం లేదు.

# జూబ్లీహిల్స్‌లో ఓటర్లను రేవంత్ రెడ్డి బెదిరిస్తున్నారు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయకుంటే పథకాలు రద్దవుతాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓటర్లను బెదిరిస్తున్నారని బీజేపీ నేతలు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారం సందర్భంగా ఆయన చేసిన వ్యాఖ్యలపై ఏలేటి మహేశ్వర్ రెడ్డి, పాయల్ శంకర్ పలువురు పార్టీ నాయకులతో కలిసి ఈసీకి ఫిర్యాదు చేశారు. పథకాలు రద్దవుతాయని బెదిరించిన ముఖ్యమంత్రిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. రెండు రోజుల ముందు, అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇవ్వడంపై కూడా బీజేపీ నేతలు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఉప ఎన్నికల సమయంలో ఓ వర్గం ఓట్ల కోసం ఆయనకు మంత్రి పదవి ఇస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో, కాంగ్రెస్‌కు ఓటు వేయని వారికి ప్రభుత్వం నుంచి లభించే ప్రయోజనాలను ఆపేస్తామని ప్రజలను బెదిరించడాన్ని బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి తప్పుబట్టారు. ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ, రేవంత్ రెడ్డిపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశామని తెలియజేశారు. 23 నెలల కాంగ్రెస్ పాలనలో ఇచ్చిన 420 హామీలలో దేనిని కూడా అమలు చేయలేదని విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయకుంటే రేషన్ కట్ అవుతుందని, పెన్షన్ రాదని చెప్పడం బ్లాక్‌మెయిల్ కిందకు వస్తుందని అన్నారు.

ఢిల్లీ పేరు మార్చండి

డిమాండ్ చేస్తోంది. తాజాగా ఒక ఎంపీ లేఖ రాయడం చర్చనీయాంశమైంది. ఢిల్లీ పేరును 'ఇంద్రప్రస్థ'గా మార్చడం ద్వారా అది చారిత్రక, సాంస్కృతిక, నాగరికత మూలాలను ప్రతిబింబిస్తుందని ప్రవీణ్ ఖండేల్‌వాలా పేర్కొన్నారు. నగరంలోని పాత రైల్వే స్టేషన్, అంతర్జాతీయ విమానాశ్రయాల పేర్లను కూడా మార్చాలని బీజేపీ ఎంపీ ఆ లేఖలో కోరారు. దేశ రాజధానిలో పాండవుల విగ్రహాలను ఏర్పాటు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రయాగ్‌రాజ్, అయోధ్య, ఉజ్జయిని, వారణాసి వంటి నగరాల పేర్లు వాటి మూలాలకు అనుగుణంగా ఉన్నాయని, అలాంటప్పుడు దేశ రాజధాని పేరు కూడా అలా ఎందుకు ఉండకూడదని ఆయన ప్రశ్నించారు. నగరం పేరును 'ఇంద్రప్రస్థ'గా మార్చడం ద్వారా భారత దేశ చరిత్ర, సంస్కృతి, పాండవుల నీతి, ధర్మం భవిష్యత్తు తరాలకు తెలియజేసిన వారమవుతామని ఆయన అభిప్రాయపడ్డారు. ఢిల్లీ పేరు మార్పునకు సంబంధించిన లేఖను అమిత్ షాతో పాటు ముఖ్యమంత్రి రేఖా గుప్తాకు కూడా పంపించానని ప్రవీణ్ ఖండేల్‌వాలా తెలిపారు.

# మరో భారీ ప్రయోగానికి సిద్ధమైన ఇస్రో

శ్రీహరికోట (ప్రశ్న న్యూస్) భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో మరో భారీ ప్రయోగానికి సిద్ధమైంది. అత్యంత బరువైన పేలోడ్లను అంతరిక్షంలోకి మోసుకెళ్లే ఎల్‌వీఎం3–ఎం5 రాకెట్‌ను సతీష్ ధవన్ స్పేస్ సెంటర్‌లోని రెండో ప్రయోగవేదిక నుంచి ఆదివారం సాయంత్రం 5.26 గంటలకు ప్రయోగించనుంది. ఈ ప్రయోగం నేపథ్యంలో ఇస్రో చీఫ్ వి నారాయణన్ ఇవాళ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. మరోవైపు సీఎంఎస్%–%03 సమాచార ఉపగ్రహాన్ని కక్ష్యలోకి ప్రవేశపెట్టేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఇందులో భాగంగా శనివారం సాయంత్రం 3.26 గంటలకు కౌంట్‌డౌన్ ప్రారంభం కానుంది. 25.30 గంటల పాటూ ఈ కౌంట్‌డౌన్ కొనసాగనుంది అని ఇస్రో వెల్లడించింది. ఆదివారం సాయంత్రం 5.26 గంటలకు 4,400 కిలోల బరువు కలిగిన సీఎంఎస్%–%03 కమ్యూనికేషన్ ఉపగ్రహాన్ని మోసుకుని నింగిలోకి దూసుకెళ్లనుంది. 16.09 నిమిషాల అనంతరం ఉపగ్రహాన్ని నిర్దేశిత కక్ష్యలోకి ప్రవేశపెడతారు. ఇకపోతే 4,400 కిలోల బరువైన సమాచార ఉపగ్రహాన్ని ఇస్రో ప్రయోగించడం ఇదే మొదటిసారి కావడం విశేషం.

### సీఎంఎస్-03 ఉపగ్రహానికి ప్రత్యేక పూజలు

ఇస్రో ఏ ప్రయోగం ప్రారంభించిన అంతకు ముందు రోజు తిరుమల శ్రీవారిని ఇస్రో చీఫ్ దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తుంది. ఈ క్రమంలో శనివారం తిరుమల శ్రీవారిని ఇస్రో చైర్మన్ నారాయణన్ దర్శించుకున్నారు. ఉదయం విఐపి విరామ సమయంలో ఇస్రో శాస్త్రవేత్తలతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. సీఎంఎస్–03 ఉపగ్రహన్ని శ్రీవారి పాదాల చెంత ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శన అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో ఇస్రో చైర్మన్ నారాయణకు, రాకెట్ నమూనాకు, ఇస్రో శాస్త్రవేత్తలకు వేదపండితులు వేదాశీర్వచనం అందించారు. ఆలయ అధికారులు ఇస్రో చైర్మన్‌ను పట్టువస్త్రంతో సత్కరించి శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

### అత్యంత బరువైన ఉపగ్రహం

ఇకపోతే అత్యంత బరువైన పేలోడ్లను అంతరిక్షంలోకి మోసుకెళ్లే ఇస్రో బాహుబలిగా పేరుగాంచిన ఎల్వీఎం3–ఎం5 (మార్క్3) రాకెట్ ద్వారా జీశాట్–7ఆర్ (సీఎంఎస్–03) ఉపగ్రహాన్ని కక్ష్యలోకి ప్రవేశపెట్టేందుకు ఇస్రో అన్ని ఏర్పాట్లపూర్తి చేసింది. ఈ రాకెట్ బరువు 4,410 కిలోలు అని వివరించారు. ఈ ప్రయోగం సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ (షర్)లోని రెండో ప్రయోగవేదిక నుంచి ఆదివారం సాయంత్రం 5.26 గంటలకు జరగనుందని ఇస్రోచీఫ్ వీ నారాయణన్ ప్రకటించారు. భారత సైనిక అవసరాల కోసం ఈ కమ్యూనికేషన్ ఉపగ్రహన్ని ఇస్రో అభివృద్ధి చేసింది. ఇస్రో 4,400 కిలోల బరువైన సమాచార ఉపగ్రహాన్ని ప్రయోగించడం ఇదే తొలిసారి. రాకెట్ నింగిలోకి ఎగిరాక తన మూడు దశలను పూర్తి చేసుకుని శిఖర భాగాన ఉన్న సీఎంఎస్–03 ఉపగ్రహాన్ని 16.09 నిమిషాలకు కక్ష్యలోకి చేర్చేలా డిజైన్ చేశారు. శుక్రవారం ఫ్రీ కౌంట్‌డౌన్ నిర్వహించి రిహార్సల్‌ను పూర్తి చేసిన సంగతి తెలిసిందే.

## భార్యాభర్తల గొడవలో భార్య హత్య.. భర్త అరెస్ట్

పటాన్‌చెరు, : అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వడక్‌పల్లిలో శనివారం భార్యాభర్తల గొడవలో భార్య బానోత్ సరోజ (46) కర్రతో కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందింది. భర్త బానోత్ రాజు (48)ను పోలీసులు గుర్తించి, అరెస్ట్ చేశారు. నిజామాబాద్ జిల్లాకు చెందిన ఈ దంపతులు గత ఆరు నెలలుగా బీరంగూడలో నివసిస్తూ కూలీ పని చేసుకుంటున్నారు. గతంలో భర్త భార్యను వేధించిన కేసులో జైలుకు వెళ్లి వచ్చాడని పోలీసులు తెలిపారు. సంఘటనా స్థలానికి చేరుకున్న డీఎస్పీ ప్రభాకర్, సీ నరేశ్ వివరాలు సేకరించారు.

## భార్యను కర్రతో కొట్టి చంపిన భర్త

ఆందోల్, : సంగారెడ్డి జిల్లా వడక్‌పల్లిలో ఓ భార్యను భర్తే కర్రతో కొట్టడంతో ఆమె మృతి చెందింది. ఈ ఘటన సంగారెడ్డి జిల్లా వడక్ పల్లిలో జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి మండలానికి చెందిన సరోజ (46) రాజుతో 2005 లో వివాహమైంది. ఆరు నెలల క్రితం బతుకుదెరువు కోసం సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ మున్సిపాలిటీ లో బీరంగూడకువచ్చి కూలీ పని చేసుకుంటూ జీవిస్తున్నారు. గతనెల 25వ తేదీన వడక్ పల్లి గ్రామ శివారులో ఓ వ్యవసాయ క్షేత్రంలో పనిచేసేందుకు వచ్చారు. భార్యభర్తల మధ్య గొడవ జరిగింది.

# నితీశ్ కుమార్ మా ముఖ్యమంత్రి అభ్యర్థి

పాట్నా (ప్రశ్న న్యూస్) బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయం సాధిస్తుందని, నితీశ్ కుమార్ తమ ముఖ్యమంత్రి అభ్యర్థి అని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. ఎన్డీటీవీ నిర్వహించిన బీహార్ పవర్ ప్లే కాన్క్లేవ్‌లో ఆయన మాట్లాడుతూ, రాజకీయ అవగాహన కలిగిన రాష్ట్రాలలో బీహార్ ఒకటని అన్నారు. ఈ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఎన్డీయేకు అనుకూలంగా ఉంటాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఎన్నికల తేదీలను ప్రకటించకముందే బూత్ స్థాయి నుంచి పాట్నా వరకు అన్ని పార్టీలు ప్రచారం ప్రారంభించాయని తెలిపారు. గత 20 ఏళ్లలో బీహార్‌లో అభివృద్ధికి పునాది వేశామని ఆయన పేర్కొన్నారు. నితీశ్ కుమార్ పాలనలో రాష్ట్రంలో శాంతిభద్రతలు మెరుగుపడ్డాయని ప్రజలందరూ చెబుతున్నారని అమిత్ షా అన్నారు. గంగానదిపై నాలుగు వంతెనలు నిర్మించామని, మరో పది వంతెనలు నిర్మాణంలో ఉన్నాయని, ఇది సాధ్యమవుతుందని ఎవరూ ఊహించలేదని తెలిపారు. గతంలో దోపిడీలు, హత్యలు జరిగేవని, ఎన్డీయే హయాంలో అవి ఆగిపోయి అభివృద్ధి జరిగిందని ఆయన అన్నారు. ఉపాధి అవకాశాలను వివిధ మార్గాల్లో సృష్టించవచ్చని అమిత్ షా అన్నారు. తేజస్వి యాదవ్ 2 కోట్లకు పైగా ఉద్యోగాలు ఇస్తామని చెబుతున్నారని, అది బీహార్ బడ్జెట్‌ను చూస్తే సాధ్యం కాదని అన్నారు. ఆ హామీని నెరవేర్చడానికి ప్రస్తుత రాష్ట్ర బడ్జెట్ కంటే నాలుగు రెట్లు ఎక్కువ అవసరమని ఆయన పేర్కొన్నారు. బీహార్ నుంచి వలసలు తగ్గాలంటే ఇక్కడే స్వయం ఉపాధి అవకాశాలు సృష్టించాలని అమిత్ షా సూచించారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో తాము నితీశ్ కుమార్ నాయకత్వంలోనే ముందుకు వెళుతున్నామని చాలాసార్లు స్పష్టం చేశామని అమిత్ షా అన్నారు. ఎన్డీయే గెలుస్తుందని, ఆయనే ముఖ్యమంత్రి అని ఆయన పునరుద్ఘాటించారు. గెలిచిన తర్వాత రాజ్యాంగ ప్రక్రియ ప్రకారం ముందుకు వెళతామని తెలిపారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో 160 సీట్లలో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. మిగిలిన సీట్లను ప్రతిపక్షాలు, ఇతర పార్టీలు పంచుకుంటాయని ఆయన అన్నారు. గత ఐదేళ్లలో ఏం చేశాం, తదుపరి ఐదేళ్లలో ఏం చేస్తామనే విషయాన్ని ప్రజలకు స్పష్టంగా చెప్పాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. తమ బలం గురించి ఆలోచించకుండా, కూటమి భాగస్వాములతో కలిసి పనిచేయడమే బీజేపీ విధానమని ఆయన స్పష్టం చేశారు. మహాఘట్‌బంధన్ అధికారంలోకి వస్తే తిరిగి జంగిల్ రాజ్ వస్తుందని హెచ్చరించారు. బీహార్ ప్రజలు ఓటు వేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని ఆయన కోరారు.

# దినదిన సేవా యజ్ఞం.. ఆకలి తీర్చడమే లక్ష్యం

సత్తుపల్లి, : సత్తుపల్లి లయన్స్‌క్లబ్ బాధ్యులు విభిన్న సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి ముందుకు సాగుతున్నారు. సాధారణంగా క్లబ్ ఆధ్వర్యంలో నేత్ర, దంత, వైద్య శిబిరాలతోపాటు బ్లడ్ డొనేషన్ క్యాంపులు నిర్వహించేవారు. విద్యార్థులకు పలు వితరణలు, పాఠశాలల్లో మౌలిక వసతులకు చేయూత ఇచ్చేవారు. కొవిడ్ సయంలోనూ పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. వీటికితోడు ప్రస్తుతం మానవతా విలువలకు పెద్దపీట వేస్తూ మరో విశిష్ట సేవనూ కొనసాగిస్తున్నారు. ఆకలితో బీదలు, అభాగ్యులు పస్తులు ఉండకూడదన్న లక్ష్యంతో 'మీల్స్ ఆన్ వీల్స్' కార్యక్రమం ద్వారా సేవలను విస్తృతం చేశారు. నిత్యం ఉదయం దాదాపు 200 నుంచి 250 మందికి అల్పాహారం ఏర్పాటు చేస్తున్నారు.

## నష్టపోయిన వరి పంటలను

# పరిశీలించిన మాజీ మంత్రి

పాలకుర్తి, : జనగామ జిల్లా పాలకుర్తి మండలం లక్ష్మీనారాయణపురంలో మొంథా తుఫాన్ కారణంగా నష్టపోయిన వరి పంటలను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు శనివారం పరిశీలించారు. తుఫాన్ వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని, తడిసిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలని, నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరానికి రూ. 25వేలు నష్టపరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు.

## ప్రచార రథాలను ప్రారంభించిన ఆలయ పర్యవేక్షకులు



జనగామ,: జనగామ జిల్లా పాలకుర్తిలోని స్వయంభూ శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా కొండపై వెలిగించే అఖండ జ్యోతి దర్శనం కోసం శనివారం ప్రచార రథాలను ఆలయ పర్యవేక్షకులు కొత్తపల్లి వెంకటయ్య జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ముఖ్య అర్చకుడు దేవగిరి లక్ష్మన్న శర్మ, అర్చకులు డీవీఆర్ శర్మ, దేవగిరి అనిల్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## నూతన జిల్లా కోర్టుల నిర్మాణ పనులకు శంకుస్థాపన

భూపాలపల్లి, : భూపాలపల్లిలో నూతన జిల్లా కోర్టుల నిర్మాణ పనులకు హైకోర్టు జడ్జిలు జస్టిస్ వేణుగోపాల్ రావు, నామవరపు రాజేశ్వర్ రావు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి సీహెచ్ రమేష్ బాబు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ చారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ కిరణ్ కారే, అధికారులు, న్యాయవాదులు పాల్గొన్నారు. జిల్లా కోర్టులు ఒకే భవనంలోకి అందుబాటులోకి వస్తాయని తెలిపారు.

## బాత్రూమ్ గోడ కూలి 5వ తరగతి విద్యార్థి మృతి

ములుగు,: వరంగల్ జిల్లా సంగేమ్ మండలం చింతలపల్లి గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. వేల్పుల నవదీప్ (11) అనే బాలుడు, తన ఇంటి పక్కన ఉన్న బన్ను రమేష్ ఇంటి బాత్రూమ్ గోడ ఇటీవల కురిసిన వర్షాలకు తడిసి కూలిపోవడంతో మృతి చెందాడు. హెల్లో హిం పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న నవదీప్, దుకాణానికి వెళుతుండగా గోడ కూలి అతనిపై పడటంతో ఈ ఘోరం జరిగింది.

## ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు రైతులు మృతి

వర్ధన్నపేట, : పర్వతగిరి మండలం మల్యా తండాలో జొన్నలు పట్టే మిషన్ ట్రాక్టర్ వెనుక భాగంలో అమర్చి దానిపై ప్రయాణిస్తున్న ఇద్దరు రైతులు, బానోతు రాములు, బానోతు హర్లా, ప్రమాదానికి గురయ్యారు. మిషన్ పల్టీ కొట్టడంతో రాములు అక్కడికక్కడే మృతిచెందగా, హర్లా వరంగల్ ఎంజీఎంలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. మరికొంతమంది రైతులు కూడా ఈ ప్రమాదంలో గాయపడినట్లు సమాచారం.

## ఆసుపత్రిలో సెల్ ఫోన్లు వాడొద్దు:

మహబూబాబాద్, : మహబూబాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది సెల్ ఫోన్లు వాడరాదని ఎమ్మెల్యే మురళి నాయక్ ఆదేశించారు. మార్చురీ ఘటనపై ఆయన శనివారం ఆసుపత్రి సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. సూపరింటెండెంట్, సిబ్బంది సమయపాలన పాటించడం లేదని, రోగుల పట్ల అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.

## మాటమీద నిలబడే వ్యక్తి రాహుల్ గాంధీ:

సంగారెడ్డి, : టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సంగారెడ్డిలో శనివారం మీడియాతో మాట్లాడుతూ, రాహుల్ గాంధీ మాట మీద నిలబడే వ్యక్తి అని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ 300 సీట్లు గెలిచి రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. స్విస్ బ్యాంకు నుంచి నల్లధనం తెచ్చి ఒక్కొక్కరి ఖాతాలో 15 లక్షలు, రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న ప్రధాని నరేంద్ర మోడీని ఎందుకు నిలదీయడం లేదని ప్రశ్నించారు.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో ప్రచార హోరు

## - మాటల తూటాలతో బస్తీలను చుట్టేస్తున్న ముఖ్యులు








**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాజకీయం మొత్తం జూబ్లీహిల్స్ చుట్టూ తిరుగుతోంది. మూడు ప్రధాన పార్టీలు ఉపఎన్నికల ప్రచారంపైనే ఫోకస్ పెట్టాయి. ఇంకా ప్రచారానికి పది రోజులు మాత్రమే సమయం ఉండటంతో ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి బడా నేతలు బస్తీల్లో ప్రచారం చేస్తున్నారు. దీంతో వింటర్‌లో పొలిటికల్ హీట్ తారాస్థాయికి చేరుకుంది. ఇప్పటి వరకు మంత్రులు, కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు మాత్రమే కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ తరఫున ప్రచారం చేశారు. ఇప్పుడు రంగంలోకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగారు. కార్నర్ మీటింగ్స్‌తో ప్రజల మధ్యకు వచ్చారు. ప్రత్యర్థులపై విరుచుకుపడుతూనే, రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన పథకాలు, ఇతర సంక్షేమ కార్యక్రమాలను వారి ముందు పెడుతున్నారు. కేవలం మీటింగ్‌లకే పరిమితం కాకుండా నేరుగా వెళ్లి జనంతో మాట్లాడుతున్నారు.

స్థానికంగా ఉండే సమస్యలు ప్రస్తావిస్తూ వాటి పరిష్కారానికి మార్గాలు చూపిస్తామంటున్నారు. నవీన్ యాదవ్, అజారుద్దీన్ ఇద్దరూ ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడతారని చెప్పుకొస్తున్నారు. స్థానికంగా ఉండే ముస్లిం ఓటర్లను ఆకట్టుకునేందుకు బీఆర్ఎస్ బీజేపీ కలిసే పని చేస్తున్నాయని వారిని నమ్ముకుంటే కచ్చితంగా ఇబ్బంది పడతారని అంటున్నారు. వారి మాటలకు బోల్తాపడొద్దని హితవు పలుకుతున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ నేతలకు కౌంటర్‌గా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రంగంలోకి దిగారు. కాంగ్రెస్‌కు ఈ ఎన్నికల్లో డిపాజిట్ దక్కకుండా ఓడిస్తేనే వారు ఇచ్చిన ఆరు హామీలు కచ్చితంగా అమలు చేస్తారని ప్రచారం చేస్తున్నారు. ఆయన కూడా షేక్‌పేటలో తొలి రోడ్‌షో నిర్వహించారు. బాకీ కార్డులు చూపించి ప్రచారానికి వచ్చిన కాంగ్రెస్ నాయకులకు వాటి గురించి నిలదీయాలని చెబుతున్నారు.

ఓడిపోతున్నామని తెలిసినందున ఓటర్లను మభ్యపెట్టేందుకు అజారుద్దీన్‌కు మంత్రిపదవి ఇచ్చారని ఆరోపించారు. జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి సునీత విజయం ఖాయమైపోయిందని, అయితే మెజార్టీ ఎంత అనేది తేలాల్సి ఉందని అన్నారు కేటీఆర్. కాంగ్రెస్, బీజేపీ ఎంత కలిసి వచ్చినా గెలిచేది లేదని అభిప్రాయపడ్డారు. సాధారణంగా గెలవలేమని చెప్పి రౌడీయిజం చేస్తున్నారని, అందుకే ఆకు రౌడీని పోటీలో నిలబెట్టారని నవీన్ యాదవ్‌ను ఉద్దేశించి కామెంట్స్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ వచ్చి రెండేళ్లు అవుతున్నా ఒక్క ఇంటిని కూడా కట్టి ఇవ్వలేదని, కానీ హైడ్రా పేరుతో విధ్వంసం సృష్టిస్తున్నారని మండిపడ్డారు. పదేళ్ల పాలనలో చేసిన మంచిని, రెండేళ్లలో కాంగ్రెస్ పాలనలో లోపాలు, అమలు కాని హామీలు ప్రస్తావిస్తూ ఓటర్లను మెప్పించే ప్రయత్నాల్లో కేటీఆర్ ఉన్నారు. ఆ దిశగానే ఆయన ప్రసంగాలు సాగుతున్నాయి.

కాంగ్రెస్ కార్నర్ మీటింగ్‌తో ప్రజల్లోకి వెళ్తుంటే బీఆర్ఎస్ రోడ్‌షోలతో ఆకట్టుకుంటే బీజేపీ ఇంటింటి ప్రచారానికి శ్రీకారం చుట్టింది. కాంగ్రెస్ తప్పులు ప్రజలకు తిప్పలు అన్నట్టు ఛార్జ్‌షీట్‌ను విడుదల చేయబోతోంది. ఇప్పటికే కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సహా పలువురు నేతలంతా ఇంటింటికీ వెళ్లి ఓటర్ తలుపు తడుతున్నారు. ఛార్జ్‌షీట్ విడుదల చేసి దాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లనున్నారు. నవీన్ యాదవ్ కాంగ్రెస్ అభ్యర్థి కారని, ఎంఐఎం నిర్ణయించిన వ్యక్తిగా ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఎంఐఎం సహాయంతో జూబ్లీహిల్స్‌లో గట్టెక్కే ప్రయత్నాల్లో ఉందని ఆరోపిస్తున్నారు. పోటీలో బీఆర్ఎస్ లేనేలేదని, కేవలం ఈ పోటీ ఎంఐఎం, బీజేపీ మధ్యే ఉంటోందని ప్రజల్లోకి తీసుకెళు న్నారు. తెలంగాణలో అధికారంలోకి లేకపోయినా చాలా మంచి చేస్తున్నామని జూబ్లీహిల్స్‌లో బీజేపీ అభ్యర్థి దీపక్ రెడ్డిని గెలిపిస్తే ప్రజలకు మరింత మంచి జరుగుతుందని తెలిపుతున్నారు. ఇలా మూడు పార్టీల ముఖ్య నేతలు ఒకేసారి జూబ్లీహిల్స్ బస్తీల్లో తిరుగుతూ ప్రజలను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. మరో పది రోజుల్లో జరిగే ఎన్నికల్లో విజయం సాధించి జూబ్లీహిల్స్‌లో జెండా ఎగరేయాలని చూస్తున్నాయి.

# కానరాని మీడియా స్వేచ్ఛ...

ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభమైన మీడియా రంగానికి కష్టకాలం దాపురించింది. మీడియా కు స్వేచ్ఛ, జర్నలిస్టులకు రక్షణ ఎండ మావులే అవుతు న్నాయి. గత కొన్నేళ్లలో ప్రపంచం లోని పలు దేశాలలో దాదాపు వెయ్యి మంది జర్నలిస్టులు విధి నిర్వహణలో హత్యకు గురయ్యారు. మన దేశం లోనూ హత్యలకు, చిత్ర హింసలకు, దాడులకు గుర వుతున్న సంఘటనలు లేక పోలేదు. మే 3వ తేదీ "ప్రపంచ పత్రికా స్వేచ్ఛాదినం", నవంబరు 2న "జర్నలిస్టులపై నేరాలు చేసిన వారిని శిక్షించకుండా వదల వద్దని కోరే అంతర్జాతీయ దినం", నవంబరు 16న "భారత పత్రికా దినం". ఇలా ఎన్ని దినోత్సవాలు జరిపినా పరిస్థితులలో మార్పు రాక పోవడం విచారకరం. జర్నలిస్టులకు రక్షణ చర్యలు తీసుకోక పోవడం బాధాకరం. నవంబరు 2వ తేదీ దినం విషయానికి వస్తే అంతర్జాతీయ భావ ప్రకటనా స్వేచ్ఛ పరస్పర మార్పిడి ' (ఇంటర్నేషనల్ ఫ్రీడమ్ ఆఫ్ ఎక్స్‌ప్రెషన్ ఎక్స్ఛేంజ్ - ఐఎఫ్ఇఎక్స్) అనే ఒక ప్రపంచ పౌర సంస్థల యంత్రాంగం ప్రతి ఏడాది నవంబరు 2న 'జర్నలిస్టులపై నేరాలు చేసిన వారిని శిక్షించకుండా వదల వద్దని కోరే అంతర్జాతీయ దినం' 2011లో నిర్ణయించింది. ఆ తేదీని ఎందుకు ఎంచుకున్నారంటే 2009 నవంబరు 23న ఫిలిప్ప యిన్స్ లోని మాగుయిండానా ప్రాంత గవర్నర్ ఎన్నికలో ఒక అభ్యర్థి నామినేషన్ పత్రాలు దాఖలు చేసే కార్యక్రమంలో పాల్గొనేందుకు కొందరితో పాటు, వార్తా సేకరణకై పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు కూడా వెళ్లారు. వారి వాహన శ్రేణిపై విరుచుకు పడిన సాయుధ ముఠా, వారందరినీ అభ్యర్థి మద్దతు దారులుగా భావించి కిడ్నాప్ చేసి కాల్చి చంపింది. ఈ దారుణ కాండలో 58 మంది మరణించగా వారిలో 34 మంది జర్నలిస్టులే వున్నారు. 2013లో ఐఎఫ్ఇఎక్స్ సభ్యులు, భావ ప్రకటనా స్వేచ్ఛను కోరుకొనే పౌరసమాజ కార్యకర్తల వినతి, పరిస్థితి తీవ్రత మేరకు 2013 డిసెంబరులో ఐక్యరాజ్య సమితి 70వ వార్షికోత్సవం సందర్భంగా జనరల్ అసెంబ్లీ ఒక తీర్మానాన్ని ఆమోదించి నవంబరు రెండవ తేదీని 'జర్నలిస్టులపై నేరాలు చేసిన వారిని శిక్షించకుండా వదల వద్దని కోరే అంతర్జాతీయ దినం' పాటించాలని నిర్ణయించింది. అదే సంవత్సరం నవంబరు రెండున మాలీ దేశంలో వార్తల సేకరణకు వెళ్లిన ఇద్దరు ఫ్రెంచి జర్నలిస్టులు ఘిస్లైన్ డ్యూపాంట్, క్లాడె వెర్లోన్‌లను హత్య చేశారు. అప్పటి నుంచి జర్నలిస్టుల మీద నేరాలు చేసిన వారెవరినీ వదలవద్దంటూ ఐఎఫ్ఇఎక్స్ సంస్థ ప్రతి ఏటా కార్యక్రమాలు నిర్వహిస్తున్నది. ఏటా ఆ రోజు ఐరాస సభ్య దేశాలు తమ దేశాలలోని జర్నలిస్టుల కేసులను సమీక్షించాలని, దోషులకు శిక్షలు పడేవిధంగా చర్యలు తీసుకో వాలని నివేదికలు ప్రకటించాలని యునెస్కో సభ్యదేశాలకు లేఖలు రాయటమే గాకుండా ప్రతి సంవత్సరం ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నది. స్వాతంత్ర్యానికి ముందు కూడా మీడియాలో రెండు తరగతులు వుండేవి. ఒకటి స్వాతంత్ర్య లక్ష్యం కోసం ప్రధానంగా పని చేసినవి, రెండవ తరగతి బ్రిటీష్ సామ్రాజ్య వాదులతో ఘర్షణ పడకుండా స్వామికార్యం, స్వకార్యం నెరవేర్చు కొనేవి. తరువాత దేశ మీడియాలో ఆగీత చెరిగి పోయింది. ప్రజల కోసం, ప్రజల సమస్యల మీద కేంద్రీకరణ లేదు. ఎవరు అధికారంలో వుంటే వారి భజనచేస్తూ లాభార్జనే ప్రధాన వ్యాపకంగా మారింది. అందుకోసం వార్తను, దృశ్యాన్ని వ్యాపార సరకులుగా మార్చి వేశారు. స్వాతంత్ర్యానికి ముందు బ్రిటీష్ వారిని వ్యతిరేకిస్తూ పత్రికలు పెట్టిన ఎందరో తమ ఆస్తులను ఫణంగా పెట్టారు. ప్రస్తుతం అధిక సంఖ్యాక పత్రికలు,చానళ్లు లాభాల కోసం నడుస్తున్నవే. మా పత్రిక ధర మీరు కొనే సమోసా కంటే తక్కువే అని గతంలో ఒక మీడియా సంస్థ ప్రచారం చేసుకుంది. ఇప్పటికీ పత్రికలు సమోసా కంటే తక్కువ ధరలకే లభిస్తున్నాయి. ఒక్క పత్రికలు తప్ప ప్రపంచంలో ఏ వస్తువూ తయారీ ధరకంటే తక్కువకు లభ్యం కావటం లేదు. దీని అర్థం వాటి నిర్వాహకులు తనకు తగిన ఆదాయం, లాభాలు లేకుండా నడుపుతున్నారనా? టీవీ ఛానల్స్ కూడా అంతే. కొన్ని పార్టీలు, వాటి నేతలు, వ్యాపార సంస్థల వార్తలను ఇస్తే ఏదో మార్గంలో కాసులు కురుస్తాయి. కొన్నింటికి మాత్రమే ఎలాంటి ప్రతిఫలమూ వుండదు. అందుకే నేడు నూటికి తొంభై తొమ్మిది సంస్థలు మాకేమిటి అన్నట్లుగా వ్యవహరిస్తున్నాయి. అలాంటి వాటికి భావ ప్రకటనా స్వేచ్ఛ వుంటేనే లేకపోతేనేం. నేడు మీడియా సంస్థలను డబ్బులు సంపాదించే పెట్టుబడి దారులు నడుపుతున్నారు తప్ప సంపాదకులకు ఎలాంటి స్వేచ్ఛ లేకుండా పోతోంది. సంపాదన, అధికారం ధ్యేయాలైన మీడియా నిర్వాహకులు వార్తలను అమ్ము కోవటానికి ఏమాత్రం వెనకాడటం లేదు. ఈ కారణంగానే గతంలో, ప్రస్తుతం ఎవరు అధికారంలో వున్నా మీడియాను పూర్తిగా తమ చెప్పుచేత ల్లోకి తీసుకొనేందుకు ప్ర యత్నించడం కొనసాగుతున్నది.

లొంగని వాటి ఆర్థిక మూలాలను దెబ్బ తీసేందుకు, తద్వారా వాటి మూతకు ప్రయతాలు జరుగడం నిత్య కృత్యమే. మీడియా స్వేచ్ఛకు కలుగుతున్న హాని గురించి ఒక్క మాట కూడా రాయలేని నిస్సహాయ సంపాదకులను నేడు మనం చూస్తున్నాం. ఫోర్త్ ఎస్టేట్‌గా మన్ననలను పొందిన మీడియా రియలెస్టేట్‌గా మారిపోయిందనే ఆరోపణలు నిత్యం వినాల్సి వస్తోంది. మీడియా యజమానులు, రాజకీయ నేతలకు మధ్య వున్న గీత దాదాపుగా చెరిగి పోయింది. ఒకరి ప్రయోజనాలను ఇంకొకరు కాపాడు కుంటున్నారు. కొందరు రాజకీయ నేతలు స్వయంగా మీడియా సంస్థలను ఏర్పాటు చేసుకున్నారు. అధికారంలో వున్నపుడు దానిని అడ్డుపెట్టుకొని లాభాలు సంపాదించటం, ప్రతిపక్షంలో వున్నపుడు వాటినే పెట్టుబడిగా పెట్టి నిలుపుకోవటం గతంలో జరుగుతున్నదే. ఇప్పుడు రాజకీయ నేతలు, వారి కనుసన్నలలో మెలిగే మీడియా సంస్థలు ఎక్కడ అధికారం వుంటే ఆవైపే చేరటం రివాజుగా మారింది. దేశంలోని గుత్త పెట్టుబడిదారీ సంస్థలు మీడియా రంగంలో ప్రవేశించటంతో పత్రికా స్వేచ్ఛ హరించుకు పోతున్నది. పాలక పక్షాలు స్వార్థమే పరమార్థంగా వ్యవహరిస్తున్నా యన్నది స్పష్టం. గతంలో కాంగ్రెస్ అత్యవసర పరిస్థితిని ప్రకటించి మీడియా వార్తలపై ప్రత్యక్ష సెన్సార్‌షిప్ విధించింది. ఇప్పుడు అదే కాంగ్రెస్ లేదా బిజెపి వాటితో జట్టుకట్టే పాలకవర్గ ప్రాంతీయ పార్టీలు మీడియా మీద పరోక్ష సెన్సార్‌ను అమలు జరుపు తున్నాయి. వారికి ఇష్టం లేని వార్త అసలు రాక పోవటం లేదా కనిపించీ కనిపించ కుండా ఒక మూలన పడ వేయటమో జరుగుతోంది. తమ విధానాలను ప్రశ్నించిన మీడియా సంస్థలకు ప్రకటనలు నిలిపి వేయటం, టీవీ ఛానల్స్ అయితే కేబుల్ నిర్వాహకులను బెదిరించి ఛానల్స్ ప్రసారాలను అడ్డు కోవటాన్ని చూస్తున్నాం. మన దేశంలో గత కొన్నేళ్లుగా కుహనా వార్తలు సామాజిక మాధ్యమాన్ని ముంచెత్తు తున్నాయి. నిజం మూడు అడుగులు వేసే లోగా అబద్ధం ముప్పై అడుగుల ముందు వుంటోంది. అవన్నీ ఒక పథకం ప్రకారమే వెలువడు తున్నాయి. ఏది నిజమో ఏది కాదో తెలుసుకో లేని గందరగోళంలో జనాన్ని పడ వేసేందుకు, నిజాన్ని కూడా ఒక పట్టాన నమ్మకుండా చేసేకుట్ర దీనిలో వుంది. రెండవ ప్రపంచ యుద్ధంలో హిట్లర్ ప్రభుత్వంలో మంత్రిగా వున్న గోబెల్స్ ఒక అబద్ధాన్ని వందసార్లు చెబితే నిజమై కూర్చుంటుంది అన్న సూత్రంతో పని చేశాడు. ఇప్పుడు మనిషి మనిషికీ ఇంటర్నెట్ అందుబాటు లోకి రావటంతో గోబెల్స్‌లు వికటాట్టహాసం చేస్తున్నారు. వెనుకా ముందూ చూడకుండా వాట్సప్, ఫేస్‌బుక్ వంటి సామాజిక మాధ్యమాల్లో వచ్చిన సమాచారాన్ని ప్రతి ఒక్కరూ ఇతరుల మీద ఎత్తి పోస్తున్నారు. అవాస్తవాలు, వక్రీకరణలు ప్రచారం చేస్తూ, నకిలీలను నిజమైనవిగా చిత్రించటం మనకు నిత్యం అనుభవైక వేద్యమే. ప్రధాన స్రవంతి మీడియా సంస్థలు కూడా ఇందుకు తమవంతు తోడ్పాడును అందిస్తున్నాయి. అందువలన నిజమైన వార్తలు, నిజమైన పత్రికా, మీడియా స్వేచ్ఛ అంటే జనం కూడా గందర గోళానికి గురి అవుతున్నారు. మన దేశంలో 1956లో ఏర్పాటు చేసిన తొలి ప్రెస్ కమిషన్ సిఫార్సుల మేరకు 1966 నవంబరు 16న ప్రెస్ కౌన్సిల్ ఏర్పడింది.

ఆ రోజును జాతీయ పత్రికా దినంగా పాటిస్తూ 1997 నుంచి ప్రెస్ కౌన్సిల్ ప్రతి ఏటా కార్యక్రమాలు నిర్వహిస్తున్నది. స్వేచ్ఛాయుతమైన, జవాబుదారీ తనంతో కూడినదిగా మీడియా వుండాలనే లక్ష్యాన్ని ప్రకటించారు. ఆచరణలో స్వేచ్ఛను హరించే వారిని, అడ్డగోలుగా వ్యవహరించే మీడియా సంస్థలనూ సరైన దారిలో పెట్టటంలో ప్రెస్ కౌన్సిల్ చేష్టలు ఉడిగి ఉంది. ఘటనలపై విచారణలు జరపటం, సిఫార్సులు చేయటం, సుభాషితాలు చెప్పటం తప్ప దానికి ఎలాంటి అధికారాలు లేవు. దేశంలో ప్రెస్ కౌన్సిల్ నేడు ఏమీ చేయలేని స్థితిలో ఉంది. అటు తప్పు చేసిన యాజ మాన్యాలను, ఇటు మీడియా స్వేచ్ఛను హరిస్తున్న ప్రభుత్వాలను నిలదీయలేని సంకట స్థితిలో వుంది. ప్రెస్ కౌన్సిల్‌కు, ప్రజాస్వామ్య పద్ధతుల్లో ప్రతినిధుల ఎంపిక జరగాలని, తగిన అధికారాలు ఇవ్వాలన్న న్యాయమైన డిమాండ్లను ఎవరూ పట్టించు కోవటం లేదు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

జహీరాబాద్, : ఝరాసంగం మండలం ఏడాకులపల్లి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్యరావు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ కూడా పాల్గొన్నారు.



## సోయా టోకెన్ల కోసం
# అర్ధరాత్రి నుంచే పడిగాపులు..



మంచిర్యాల, : నిర్మల్ జిల్లా తానూర్, కుబీర్, భైంసా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో(పీఏసీఎస్) సోయా టోకెన్ల కోసం రైతులు బారులు తీరారు. ఈరోజు నుంచే ఆయా కేంద్రాల్లో సోయా టోకెన్లను పంపిణీ చేస్తారని తెలియడంతో రైతులు అర్ధరాత్రి నుంచే అధిక సంఖ్యలో చేరుకున్నారు. తానూర్ సెంటర్ వద్దే రైతులు క్యూలైన్‌లో నిద్రపోయారు. కుబీర్ పీఏసీఎస్‌లో టోకెన్ల పంపిణీలో స్వల్ప తోపులాట చోటు చేసుకుంది. కార్యాలయం గద్దెపై నుంచి రైతులు జారిపడ్డారు. కొన్ని కేంద్రాల్లో రైతులు క్యూలైన్లలో చెప్పులు, బండ రాళ్లు పెట్టారు. అధికారులు స్పందించి సోయా టోకెన్ కౌంటర్లను పెంచాలని కోరుతున్నారు.

# ఉద్యోగాలు రాకపోతే కాంగ్రెస్‌ను ఓడించండి

బెల్లంపల్లి, : తమకు ఉద్యోగాలు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని ఆరోపిస్తూ, రెండు లక్షల ఉద్యోగాల హామీ నెరవేర్చని కాంగ్రెస్ పార్టీని ఓడించాలని కోరుతూ హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో నిరుద్యోగులు వినూత్నంగా నిరసన తెలిపారు. ఎన్నికల ప్రచారం జరుగుతున్న సమయంలో మోకాళ్లపై నిలబడి, స్థానిక ప్రజలను తమకు న్యాయం చేయాలని, కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఓటు వేయాలని వేడుకున్నారు. ఈ నిరసన స్థానికంగా చర్చనీయాంశమైంది.

# జనారణ్యంలోకి అడవి పందులు

చెన్నూరు, : శనివారం, జన అరణ్యంలోకి అడవిపందుల గుంపు వచ్చి బీభత్సం సృష్టించింది. పంట చేనులో నుంచి రోడ్డు మీదకు వచ్చిన పందుల గుంపును చూసి ప్రజలు కేకలు వేశారు. ఈ క్రమంలో విధులకు వెళ్తున్న ఫారెస్ట్ ఎనిమల్ ట్రాకర్ బోజ్జిరావును ఒక పంది వేగంగా ఢీ కొట్టింది. ఆ పంది పరిగెత్తుకెళ్లి బావిలో పడింది. గాయాలపాలైన బోజ్జిరావును తిర్యాణి ప్రాథమిక ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. బావిలో పడిన అడవి పందిని రక్షించడానికి అటవీ శాఖ అధికారులు, సింగరేణి రెస్క్యూ టీం ప్రయత్నాలు కొనసాగిస్తున్నాయి.

# పొగమంచు.. ప్రమాదపుటంచు

సిర్పూర్, : తుపాను అనంతరం ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా తగ్గాయి... ఉదయం పొగమంచు తీవ్రత కనిపిస్తోంది. రెండు రోజులుగా వాహన చోదకులు లైట్లు వేసుకొని ప్రయాణించాల్సి వస్తోంది. ఎదురుగా ఏమొస్తుందో తెలియని పరిస్థితిలో ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు ఎక్కువ. ఈ నేపథ్యంలో వాహనదారులు అప్రమత్తంగా ఉండాలి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల్లో జాతీయ రహదారి 111 కిలో మీటర్ల పొడవుతో విస్తరించి ఉంది. ఇచ్చోడ ప్రాంతంలో కంకర యంత్రాలు, నేరడిగొండ ప్రాంతాల్లో రహదారికి ఆనుకొని పత్తి కొనుగోలు కేంద్రాలు ఉండటంతో సూక్ష్మ రేణువులు గాలిలోకి ఎక్కువగా విస్తరిస్తాయి. వాటిపై గాలిలోని తేమ సాంద్రీకరణ చెంది పొగమంచు అధికంగా ఏర్పడుతుంది. మట్టి రహదారుల్లోనూ ఇదే పరిస్థితి ఉంది.

# అభివృద్ధికి బాట.. గిరిజనులకు బాసట

ఆసిఫాబాద్,: అదో మారుమూల ఏజెన్సీ మండలం. అధికంగా గిరిజన జనాభా నివసిస్తున్న ప్రాంతం. చాలా గ్రామాలకు నేటికీ తాగునీరు అందని పరిస్థితి. సరైన రోడ్లు లేక అభివృద్ధికి ఆమడ దూరంలో మగ్గుతోంది. దీని రూపు రేఖలు మార్చేలా.. కేంద్ర ప్రభుత్వం నీతి ఆయోగ్ ద్వారా ఆకాంక్షిత బ్లాక్‌గా తిర్యాణి మండలాన్ని ఎంపిక చేసింది. 2023-24 సమయంలో ఎంపికైన ఈ బ్లాక్‌లో చేపట్టే అభివృద్ధి పనులకు మొదటి దశలో ప్రణాళికలు సిద్ధం చేసి అమలు చేస్తున్నారు. రెండో దశలో కొత్త ప్రతిపాదనలను రూపొందిస్తున్నారు.

# రెండు అంగన్వాడి కేంద్రాలు ప్రారంభం



జగిత్యా, : మహిళ, పిల్లలు, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జగిత్యాల అర్బన్ హౌసింగ్ కాలనీలో రెండు అంగన్వాడీ కేంద్రాలను ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజా గౌడ్, జిల్లా సంక్షేమ అధికారి డా. నరేష్, సీడీపీవో మమత, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, అడువాల లక్ష్మణ్, చెట్పల్లి సుధాకర్, దుమాల రాజ్ కుమార్, కోరే గంగమల్లు, క్యాదసు నవీన్ పాల్గొన్నారు. ఈ కేంద్రాల ప్రారంభోత్సవం ద్వారా స్థానిక ప్రజలకు మెరుగైన సంక్షేమ సేవలు అందుతాయని భావిస్తున్నారు.

# ఆటో స్టాండ్ అడ్డాను ప్రారంభించిన ఎమ్మెల్యే

కోరుట్ల, : జగిత్యాల అర్బన్ హౌసింగ్ కాలనిలో నూతన ఆటో స్టాండ్ ను ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆటో కార్మికులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సు.. స్కూటీ ఢీ.. యువతికి తీవ్ర గాయాలు

ధర్మపురి, : మల్యాల శివారులోని మొండికుంట ఒర్రె వంతెన పై శనివారం ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో తాటిపల్లికి చెందిన యువతి తీవ్రంగా గాయపడింది. వివరాల్లోకి వెళితే..తాటిపల్లికి చెందిన శృతి (20) అనే మహిళ స్కూటీపై మల్యాల వెళ్తుండగా మొండికుంట ఒర్రె వంతెనపై ఎదురుగా వస్తున్న బస్సు అదుపుతప్పి ఢీకొట్టింది. ఈప్రమాదంలో శృతి తీవ్రంగా గాయపడింది. ఆమెను జగిత్యాల ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యులు.. ఆమెను కరీంనగర్‌కు తరలించారు. 8 నెలల క్రితం శృతికి వివాహమైంది. భర్త జీవనోపాధి కోసం దుబాయిలో ఉంటున్నారు. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు.

# నష్టపరిహారం చెల్లించకపోతే ధర్నా చేస్తా:

హుజూరాబాద్, : జూపాకలో మొంథా తుపాన్ ప్రభావంతో నష్టపోయిన పంటలను హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలో 30 నుంచి 40 వేల ఎకరాల్లో పంట నష్టం జరిగిందన్నారు. . పంట నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరానికి రూ.25 వేలు, పత్తి పంటకు రూ. 50 వేలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కొనుగోలుదారులు పత్తి రైతులకు తేమ పేరుతో ఇబ్బందులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.. ఎలాంటి నిబంధనలు లేకుండా ప్రభుత్వం వరి, పత్తి కొనుగోలు చేయాలన్నారు.. ఈ నెల 25వ తేదీ లోపు నష్టపరిహారం చెల్లించకపోతే అంబేద్కర్ చౌరస్తా వద్ద రైతులతో కలిసి ధర్నా చేస్తానని ఆయన పేర్కొన్నారు.

## పశు పోషకుల ఆత్మ గౌరవానికి ప్రతీక "సదర్" పండుగ

**- ప్రముఖ సామాజిక వేత్త : తూడి లచ్చన్న**



గంగాధర (ప్రశ్న న్యూస్) గంగాధర మండలం, మధురానగర్ గ్రామంలో శనివారం నగరపు సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన "సదర్" వేడుకలకు ముఖ్య అతిధిగా ప్రముఖ సామాజిక వేత్త తూడి లచ్చన్న కొత్త జైపాల్ రెడ్డి, కోడూరి సత్యనారాయణ లతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "సదర్ పండుగ" పశుపోషకుల ఆత్మగౌరవానికి ప్రతీక. ఈ పండుగలో మన సమాజం ఐక్యంగా కలిసికట్టుగా జరుపుకోవడం ఆనందదాయకం.తెలంగాణ సంప్రదాయాలు,సాంస్కృతిక విలువలను కాపాడటం మనందరి బాధ్యత. ప్రభుత్వం పశుపోషకుల అభివృద్ధికి ప్రత్యేక పథకాలు రూపకల్పన చేయాలని,యువత ఈ పండుగల ద్వారా సమాజ సేవలో భాగస్వామ్యం కావాలని" ఆయన పిలుపునిచ్చారు. అనంతరం నిర్వాహకులు తూడి లచ్చన్నతో పాటుగా ముఖ్య అతిథులుగా హాజరైన కొత్త జైపాల్ రెడ్డి, కోడూరి సత్యనారాయణ లను ఘనంగా సన్మానించారు.

## మంత్రి శ్రీధర్ బాబు తోనే ఖానాపూర్ గ్రామం అన్ని విధాల అభివృద్ధి

**-గ్రామపంచాయతి భవన నిర్మాణానికి భూమి పూజ**

**శ్రీధర్ బాబు నిధులు సాంక్షన్ చేసిన అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో పనిలో నాణ్యత లోపం**

**సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**



మంథని ( ప్రశ్న న్యూస్) మంథని మండల పరిధిలోని ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తోనే ఖానాపూర్ గ్రామం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు శనివారం ఖానాపూర్ గ్రామ పంచాయతి కార్యాలయ భవన నిర్మాణానికి సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ నాయకులు, గ్రామ ప్రజలతో కలిసి భూమి పూజ చేశారు. గ్రామ పంచాయతి భవన నిర్మానానికి గానూ రూ. 20లక్షలు మంజూరయ్యాయని అయన తెలిపారు. అంతేగాకుండా ఎల్ మడుగును పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడం లో భాగంగా ఖానాపూర్ పిడబ్ల్యు రోడ్ నుంచి రుద్ర పాదాల వరకు రూ. 7కోట్లతో డబుల్ రోడ్డు నిర్మాణం పనులు జరుగుతున్నాయని తెలిపారు. భూమి పూజ కార్యక్రమాని కి వచ్చిన సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ ను మాజీ ఎంపిపి నారమల్ల లక్ష్మి రాజం, తదితరులు శాలువాతో ఘనంగా సన్మానించారు. అలాగే నారమల్ల లక్ష్మి రాజం ను నాయకులు,గ్రామస్తులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచులు సేమంతుల ఓదెలు, దొరగోర్ల శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు తోట సుధాకర్, నాయకులు బాస అశోక్, మంథని సమ్మయ్య, పెగడ రాజు, మాదర వెంకటేష్, రంగు వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మగౌరవ నిరసన ప్రదర్శన ర్యాలీకి వెళ్ళిన ఎమ్మార్పీఎస్ నాయకులు



నాచారం(ప్రశ్న న్యూస్) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ మీద సుప్రీంకోర్టు హాలులో బూటుతో దాడి చేసిన అడ్వకేటుపై తక్షణమే సుమోటోగా కేసు నమోదు చేసి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఇందిరాపార్క్ వద్ద దళితుల ఆత్మగౌరవ నిరసన ప్రదర్శన ర్యాలీకి ఎమ్మార్పీఎస్ మేడ్చల్ జిల్లా నాయకులు కోరపాక అంజి, ఉప్పల్ నియోజకవర్గం కోఆర్డినేటర్లు ఏర్పుల నాగరాజు మాదిగ, చిదురాల యాకస్వామి ఆధ్వర్యంలో నాచారం నుండి ఎమ్మార్పీఎస్ నాయకులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో ఏర్పుల నర్సింగరావు మాదిగ, పొన్నాల మహేందర్ మాదిగ, యల సంతోష్ మాదిగ, కుంటి రమేష్ మాదిగ,మధు మాదిగ మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## వికలాంగులకు పరికరాల పంపిణీ

**- దరఖాస్తుల స్వీకరణ**

**- బోయినిపల్లి ఎంపీపీఓ : భీమా జయశీల**




బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండల కేంద్రంలో రైతు వేదికలో నవంబర్ 3, 2025 (సోమవారం) ఉదయం 10.30 గంటలకు రాజన్న సిరిసిల్ల జిల్లా సంక్షేమశాఖ అధికారి ఆధ్వర్యంలో మండలంలోని వికలాంగులకు పరికరాలు (ఉపకరణాలు) పంపిణీ చేసేందుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడుతుందని,ఈ సందర్భంగా ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలోని వికలాంగులు,వృద్ధుల నుండి పరికరాల కోసం దరఖాస్తులు స్వీకరించబడతాయని, అర్హులైన వారికి తదనంతరం పరికరాలు అందజేయబడతాయని బోయినిపల్లి ఎంపీడీఓ భీమా జయశీల శనివారం వెల్లడించారు.దరఖాస్తుదారులు తమ ఆధార్ కార్డు, రేషన్ కార్డు, వికలాంగుల సర్టిఫికెట్ తో హాజరుకావాలని సూచించారు.ఈ కార్యక్రమానికి సంబంధించి ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రతీ గ్రామ పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో చాటింపు ద్వారా సమాచారాన్ని ప్రజలకు అందజేయాలని బోయినిపల్లి ఎం.పి.డీ.ఓ.జయశీల గ్రామ పంచాయితీ కార్యదర్శులను ఆదేశించారు.

## ఓయూలో ఘనంగా మంత్రి వాకిటి శ్రీహరి జన్మదిన వేడుకలు



తార్నాక(ప్రశ్న న్యూస్)ఓయూ బిసి జేఏసీ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి జన్మదిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఓయూ బీసీ జేఏసీ విద్యార్థి నాయకులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వాకిటి శ్రీహరికి 42% బీసీ రిజర్వేషన్లు సాధించేందుకు శక్తి సామర్థ్యాలను ప్రసాదించాలని ఆ భగవంతుని కోరుకుంటున్నాం అన్నారు. అదేవిధంగా బలహీన వర్గాల తరపున బలమైన గొంతుగగా ఉండాలని ఆశిస్తున్నాం అన్నారు. వాకిటి శ్రీహరి వెనుక రెండున్నర కోట్ల మంది బీసీలు ఉన్నారన్న విషయాన్ని మరువవద్దన్ని ఓయూ బిసి జేఏసీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డి శ్రీనివాస్ ముదిరాజ్, బోల్లేపల్లి స్వామి గౌడ్, అల్లుడు జగన్ ముదిరాజ్, బైరు నాగరాజు గౌడ్, భీమ్ రావు, కొమ్మానబోయిన సైదులు, కాంపాటి వెంకట్ గౌడ్, శ్రీకాంత్, తిమ్మానగరం వెంకట్, రఘు, చేర్యాల వంశీ, కౌశిక్, విద్యార్థులు పాల్గొన్నారు.

## లులు మాల్‌లో ఫ్రాగ్రెన్స్ ఫెస్ట్ ప్రారంభం

**హీరోయిన్ కామ్నా జెఠ్మలానీ చేతులమీదుగా ప్రారంభం**

**- ఈ నెల 9 వరకు కొనసాగింపు**




శేర్లింగంపల్లి (ప్రశ్న న్యూస్) నగరంలోని లులు మాల్‌లో లులు ఫ్రాగ్రెన్స్ షోకేస్-2025 శనివారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ప్రముఖ సినీ నటి కామ్నా జెఠ్మలానీ ముఖ్య అతిథిగా హాజరై ఫెస్ట్‌ను ప్రారంభించారు. రీజినల్ మేనేజర్ మహమ్మద్ షరీఫ్, లులు యాజమాన్యంతో కలిసి ఆమె ఆవిష్కరణ చేశారు. ఈ ఫెస్ట్‌లో టామ్ ఫోర్డ్, చానెల్, సీకే వంటి అంతర్జాతీయ బ్రాండ్లు, టైటాన్ స్కిన్, ఇబడి, ది మ్యాన్ కంపెనీ వంటి దేశీయ బ్రాండ్ల ఫ్రాగ్రెన్స్ ఉత్పత్తులు ఆకర్షణీయమైన తగ్గింపు ధరల్లో అందుబాటులో ఉన్నాయని షరీఫ్ తెలిపారు. తర్వాత లులు మాల్ రెండో వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన షాప్ అండ్ విన్ లక్కీ డ్రాను కామ్నా జెఠ్మలానీ నిర్వహించారు. విజేతల వివరాలు లులు మాల్ సోషల్ మీడియా ప్లాట్‌ఫార్మ్‌లలో పోస్టు చేయనున్నట్లు యాజమాన్యం తెలిపింది ఇక నవంబర్ 1 నుంచి 30 వరకు లులు మాల్ ఫుడ్‌కోర్ట్‌లో 'ఫెస్టివల్ ఆఫ్ ఫ్లేవర్స్-సీజన్-2' నిర్వహించనున్నట్లు మాల్ మేనేజర్ ఎడిల్ అరసన్ తెలిపారు. ఈ సందర్భంగా వివిధ ఆహార పదార్థాలపై ప్రత్యేక ఆఫర్లు ఉంటాయని, 'డైన్ అండ్ విన్' కాంటెస్ట్‌లో రూ. 499 లేదా అంతకంటే ఎక్కువ విలువైన కొనుగోలు చేసే కస్టమర్లకు సుజుకి అవెనిస్ స్కూటర్ గెలుచుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. "హైదరాబాద్ ప్రజలకు ఉత్తమమైన షాపింగ్, డైనింగ్ అనుభవం అందించడం మా ప్రధాన లక్ష్యం" అని మాల్ యాజమాన్యం వెల్లడించారు.


## కాంగ్రెస్ పార్టీ పట్ల అచంచల విశ్వాసం చూపిన మల్లేష్ యాదవ్

**- సేవా దృక్పథం, సాదాసీదా జీవనం - మల్లేష్ యాదవ్ ఆవిష్కృత వ్యక్తిత్వం**

**- నాటి కమ్యూనిస్టు ప్రభంజనంలో సైతం కాంగ్రెస్పతాకం ఎగరేసిన నేత**

**- బహుభాషా కోవిదుడు కొమ్మనబోయిన మల్లేష్ యాదవ్ 6వ వర్ధంతి**

**- మల్లేష్ యాదవ్ సేవలను నెమరువేసుకున్న నేతలు, కార్యకర్తలు**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,బోయినిపల్లి మండలానికి ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చిన దివంగత నాయకుడు, కాంగ్రెస్ సీనియర్ నేత కొమ్మనబోయిన మల్లేష్ యాదవ్ 6వ వర్ధంతిని బోయినిపల్లి మండల ప్రజలు, నాయకులు స్మరించుకున్నారు. ప్రజా సేవ పట్ల ఆయనకున్న అంకితభావం, పార్టీ పట్ల విశ్వాసం ఈ తరం రాజకీయ నాయకులకు ఆదర్శం అని పలువురు నేతలు అభిప్రాయపడ్డారు.కొమ్మనబోయిన మల్లేష్ యాదవ్ రాజయ్య - ఎల్లవ్వ దంపతుల ఆరవ సంతానం. బాల్యం నుంచే తెలివితేటలు, సామాజిక చైతన్యంతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు.మండలంలోని కొదురుపాక ప్రాథమికోన్నత పాఠశాల, కరీంనగర్ సైన్స్ వింగ్ కాలేజీ, ఎస్ఆర్ఆర్ డిగ్రీ కాలేజీలో విద్యనభ్యసించారు. విద్యార్థి దశలోనే కాంగ్రెస్ భావజాలం ఆకర్షించడంతో రాజకీయాల్లో అడుగుపెట్టారు.1970లో ఎన్ఎస్‌యుఐ కార్యకర్తగా రాజకీయ ప్రస్థానం మొదలుపెట్టి, యూత్ కాంగ్రెస్, సేవాదళ్ అధ్యక్షుడిగా పదవులు చేపట్టారు. అనంతరం బోయినిపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా 15 ఏళ్లపాటు నిరంతర సేవలు అందించారు. 2001లో శాభాష్‌పల్లి సర్పంచ్‌గా ఎన్నికై గ్రామాభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. 2005-2010 మధ్య వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్‌గా వ్యవహరించిన ఆయన, బోయినిపల్లి మండలానికి ప్రత్యేక మార్కెట్ కమిటీ ఏర్పాటు చేయించడంలో కీలకపాత్ర పోషించారు. ఆర్థిక, మౌలిక వసతుల అభివృద్ధికి నిధుల మంజూరుకు విశేషంగా కృషి చేశారు. 2010-2019 మధ్య ఉమ్మడి కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లా డీసీసీ వైస్‌ప్రెసిడెంట్‌గా పార్టీ బలపరిచే పనిలో ముందుండేవారు. 2019 నవంబర్ 1న ఆయన కన్నుమూశారు. ఆయన మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ గౌడ్ స్మరించారు. "మల్లేష్ యాదవ్ త్యాగం, అంకితభావం మనందరికీ మార్గదర్శనం" అని వారు పేర్కొన్నారు. నాటి రాజకీయ అలజడుల్లో కూడా కాంగ్రెస్ జెండాను ఎగరేసిన ఆయనను మండల ప్రజలు, సీనియర్ కాంగ్రెస్ కార్యకర్తలు కృతజ్ఞతతో స్మరించారు. "బోయినిపల్లి మండల అభివృద్ధికి పునాది వేసిన నాయకుడు మల్లేష్ యాదవ్" అని పలువురు అభిప్రాయపడ్డారు.

## రోగుల చెక్కులు గోల్‌మాల్!

పెద్దపల్లి, : కరీంపేటకు చెందిన తిరుపతి అనే వ్యక్తికి చెందిన సీఎంఆర్ఎఫ్ రూ. 60 వేల చెక్కు బాధితుడికి తెలియకుండా మాయమైంది. ఫిబ్రవరిలో ఆ మొత్తం డ్రా అయినట్లు తెలిసింది. ఎవరు డ్రా చేశారనే కోణంలో బాధితుడు బ్యాంకులు, కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. ఆముదాలపల్లికి చెందిన రాధమ్మ అనే బాధితురాలు కూడా తన చెక్కు(771012)ను 2024 జులై 16న జారీ చేసినా అందలేదని సీఎం కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. కాచాపూర్‌కు చెందిన సంపత్ అనే వ్యక్తి కూడా తనకు చెక్కు(887854) ఈ ఏడాది జనవరి 4న సందేశం వచ్చినా చెక్కు చేతికందలేదని బాధపడుతున్నారు.

## జోరు తగ్గిన రిజిస్ట్రేషన్లు

రామగుండం, : జిల్లాలో రిజిస్ట్రేషన్ల జోరు తగ్గింది. స్థిరాస్తి వ్యాపారంలో నెలకొన్న మాంద్యం, కఠిన నిబంధనలు వెరసి జిల్లాలో ఇళ్ల స్థలాల క్రయవిక్రయాలు గణనీయంగా తగ్గిపోయాయి. ఈ ఏడాది జనవరి నుంచి అక్టోబరు చివరి వరకు సుల్తానాబాద్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఇళ్ల స్థలాలకు సంబంధించి ఒక్క రిజిస్ట్రేషన్ జరగలేదంటే అతిశయోక్తి కాదు. పెద్దపల్లిలో రిజిస్ట్రేషన్ల సంఖ్య సగానికి పడిపోయింది. కానీ 2022-23 ఆర్థిక సంవత్సరంలో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం భూముల విలువను 30 శాతం, రిజిస్ట్రేషన్ ఫీజు 1.5 శాతం పెంచగా ఆదాయంలో పెద్దగా తరుగుదల కనిపించ లేదు.

## చిన్నారులకు వరం.. డీఈఐ కేంద్రం

మంథని, : చిన్నారుల్లో పుట్టుకతో వచ్చే లోపాలు సరిదిద్దేందుకు వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలోని జిల్లా త్వరిత చికిత్స కేంద్రం(డీఈఐసీ) బాసటగా నిలుస్తోంది. లోపాలు గుర్తించి సరైన సమయంలో వైద్యం అందిస్తూ నివారణకు చర్యలు తీసుకుంటుంది. వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రిలో 2023 ఆగస్టులో డీఈఐసీ సేవలు ప్రారంభించారు. ఇప్పటివరకు వేలాది మంది 18 ఏళ్లలోపు పిల్లలకు చికిత్స అందించారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆశా, సోషల్ వర్కర్స్, అవగాహన ఉన్నా చిన్నారుల తల్లిదండ్రులు చిన్నారుల్లో లోపాలు గుర్తించి డీఈఐసీ కేంద్రానికి తీసుకొస్తున్నారు. ప్రతినెల దాదాపు ఏడు వందల మంది వరకు వైద్య సేవలు పొందుతున్నారు.

## గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం

వేములవాడ, : వంతెనపై నుంచి మానేరు వాగులోకి దూకి గల్లంతైన వ్యక్తి మృతదేహం శనివారం లభ్యమైంది. తంగళ్లపల్లి గ్రామానికి చెందిన చల్లంగుల కృష్ణ(60) అనే వ్యక్తి కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. గత కొంత కాలంగా ఉపాధి లేక ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నాడు. ఈ క్రమంలోనే 15 రోజుల కిందట కంటి ఆపరేషన్ చేయించుకున్నాడు. గురువారం ఉదయం ఆసుపత్రికి వెళ్తున్నాని చెప్పి వెళ్లిన కృష్ణ.. సాయంత్రం మానేరు వాగులో దూకాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని గాలింపు చర్యలు చేపట్టారు. ఉదయం నుండి రాత్రి వరకు ఎస్సై ఉపేంద్రచారి ఆధ్వర్యంలో ఎస్‌డీఆర్ఎఫ్, ఫైర్, గజ ఈతగాళ్లతో గాలింపు చర్యలు చేపట్టగా.. శనివారం ఉదయం అతడి మృతదేహం లభ్యమైంది. పోస్టు మార్టం నిమిత్తం పోలీసులు మృతదేహాన్ని సిరిసిల్ల ఆసుపత్రికి తరలించారు.

## కోరలు చాస్తున్న క్షయ

కొత్తగూడెం, : వాతావరణంలో మార్పులు, మద్యపానం, పొగ తాగడం, కాలుష్య కారకాలతో జిల్లాలో క్షయ చాపకింద నీరులా విస్తరిస్తోంది. వైద్యారోగ్యశాఖ చేపట్టిన సర్వేలో బాధితుల సంఖ్య క్రమంగా పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. 2025 నాటికి క్షయరహిత దేశంగా తీర్చిదిద్దే లక్ష్యంగా 'టీబీ ఇంటెన్సిఫైడ్ టీబీ ముక్త్ భారత్ అభియాన్'లో భాగంగా సర్వే కొనసాగుతోంది. కలెక్టర్ చొరవతో కొనుగోలు చేసిన మొబైల్ ఎక్స్‌రే పరికరాలను ప్రజల వద్దకు తీసుకెళ్లి పరీక్షిస్తున్నారు. జూన్‌లో ఈ సర్వే ప్రారంభంకాగా డిసెంబరులో ముగియనుంది. జిల్లాలో ఇప్పటి వరకు 91,282 మందిని పరీక్షించగా 1,040 మందికి వ్యాధి నిర్ధారించారు.

## భద్రాచలంలో రామాలయంలో వ్రతాలు

భద్రాచలం, : భద్రాచలం సీతారామచంద్ర స్వామి ఆలయ ప్రాంగణంలో కార్తీక మాసం తొలి శనివారం సందర్భంగా సత్యనారాయణ స్వామి వ్రతాలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా వచ్చిన దంపతులు ఈ వ్రతంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం రామయ్యను దర్శించుకున్నారు. కార్తీక మాసంలో సత్య దేవుని వ్రతాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో దామోదర్ తెలిపారు.

## ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం:

పినపాక,: ఖమ్మం జిల్లా మధిర పురపాలకంలో లోతట్టు కాలనీల్లో ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపనున్నట్లు కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి వెల్లడించారు. ఇటీవల మొంథా తుపాను ప్రభావంతో పురపాలకంలోని ముస్లిం, హనుమాన్, వరదరాఘవాపురం కాలనీలు వరద ముంపునకు గురయ్యాయి. ఈ సమస్య ఖమ్మం జిల్లా మధిర పురపాలకంలో లోతట్టు కాలనీల్లో ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపనున్నట్లు కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి వెల్లడించారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

అశ్వారావుపేట, : ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన అశ్వారావుపేట మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. ఆంధ్రాలోని ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం దెబ్బకుడానికి చెందిన శ్రీను (51) కొన్నేళ్లుగా భద్రాద్రిలోని అశ్వారావుపేటలో పలు కూరగాయల దుకాణాల్లో కూలి పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో మద్యానికి బానిస అయ్యాడు. దీనికి తోడు ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ కలహాలతో తీవ్ర మనస్తాపం చెందిన అతను..అశ్వారావుపేట సమీపంలోని ఓ మామిడి తోటలో చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీట్టిన లారీ.. ఒకరి మృతి

ఇల్లందు, : పెనుబల్లి మండలం లంకపల్లి వద్ద ద్విచక్ర వాహనాన్ని.. లారీ ఢీకొట్టింది. ఈ ఘటనలో వివాహిత మృతిచెందారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం రావికంపాడుకు చెందిన గుర్రం సంపూర్ణ(45) అనే మహిళ.. తన భర్త గుర్రం వెంకటదాసుతో కలిసి ద్విచక్ర వాహనంపై ఏపీ లోని ఏలూరు జిల్లా జీలుగుమిల్లికి వెళ్తున్నారు. ఈ క్రమంలో పెనుబల్లి మండలం లంకపల్లి వద్ద ఆగి ఉన్న లారీని క్రాస్ చేసే క్రమంలో.. వెనుక నుంచి వచ్చిన మరో లారీ వీరిద్దరు ప్రయాణిస్తున్న బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సంపూర్ణ అక్కడికక్కడే మృతి చెందగా.. భర్త స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పోస్టు మార్టం నిమిత్తం మృతదేహాన్ని పెనుబల్లి వైద్యశాలకు తరలించారు. మృతురాలి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. మృతురాలికి ఇద్దరు కుమారులు ఉన్నారు.

## ఎస్పీ హెచ్చరిక.. పోలీస్ యాక్ట్ అమలు

నారాయణపేట, : మహబూబ్ నగర్ జిల్లాలో శాంతి భద్రతలను పరిరక్షించేందుకు నవంబర్ నెల మొత్తం పోలీస్ యాక్ట్-1861 అమలులో ఉంటుందని ఎస్పీ డి. జానకి తెలిపారు. పోలీసుల ముందస్తు అనుమతి లేకుండా ధర్నాలు, రాస్తారోకోలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్లు నిర్వహించరాదని ప్రజాప్రతినిధులు, సంఘాల నాయకులకు ఆమె సూచించారు. భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు.

## CHANGE OF NAME

KURA SUMALATHA (before marriage), R/o.H.No. 1-127/1, Dammannapet (V), Dharpally (Mdl), Nizamabad (dist), Telangana (state). hereby declare that I have changed my name after marriage as **Nalla Lavanya, W/o. Nalla Shankar.**

# వారణాసిలో తెలంగాణ ఆధ్యాత్మిక ప్రతిష్టను చాటిన వేములవాడ దేవస్థానం

**- రాజన్నాలయ ఈఓ రమాదేవి నేతృత్వంలో కాశీ క్షేత్రంలో ఘనంగా రాజన్న దివ్య కళ్యాణ వేడుకలు**



వేములవాడ (ప్రశ్న న్యూస్) దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి వారి వారి కళ్యాణోత్సవ వేడుకలు అత్యంత వైభవోపేతంగా వారణాసి (కాశీ)లో జరిగాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ఉత్తర్వుల ఆధారంగా పవిత్ర వారణాసి క్షేత్రంలో శనివారం శ్రీ స్వామి వారి దివ్య కళ్యాణోత్సవం భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం శ్రీ పరాశర వైదిక ఆగమ శాస్త్రవేద పరిషత్ (3), హైదరాబాద్ వారి అభ్యర్థన మేరకు నిర్వహించబడింది. వేద మంత్రోచ్చారణల మధ్య శివపార్వతుల దివ్య వివాహ వేడుక ఆరంభమై, మంగళవాయిద్యాల మాధుర్యంతో కాశీ క్షేత్రం ఆధ్యాత్మిక ఆనందంతో నిండిపోయింది. భక్తులు "హర హర మహాదేవ్" నినాదాలతో ఆలయ ప్రాంగణాన్ని మార్మోగించారు. ఈ సందర్భంగా వేములవాడ ఆలయ ఈఓ రమాదేవి మాట్లాడుతూ వేములవాడ దేవస్థానం ప్రతిష్ఠ,తెలంగాణ భక్తి సంప్రదాయం దేశవ్యాప్తంగా చాటిచెప్పే విధంగా ఈ దివ్య కార్యక్రమం నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (ఈఓ)రమాదేవి నేతృత్వంలో నిర్వహించగా అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బ్రహ్మన్నగారి శ్రీనివాస్, పర్యవేక్షకులు శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ ఉన్నారం భాస్కర్, స్థానాచారి ఇంచార్జి నమిలికొండ ఉమేష్, అలాగే వేదపండితులు, అర్చకులు నమిలికొండ రాజేశ్వర శర్మ, చంద్రగిరి శరత్, మామిడిపల్లి శరత్,కట్టూరు వెంకటయ్య పాల్గొని, వేదపారాయణం, హెూమహవనాలతో కళ్యాణాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.

## మృతురాలి కుటుంబానికి లచ్చన్న పరామర్శ - ప్రగాఢ సంతాపం



గంగాధర (ప్రశ్న న్యూస్) గంగాధర మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు తాళ్ల సురేష్ మాతృమూర్తి ఇటీవల మృతి చెందగా ప్రముఖ సామాజిక వేత్త తూడి లచ్చన్న శనివారం సురేష్ నివాసానికి వెళ్లి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. వారి వెంట టీఎల్ యువసేన సభ్యులు, తదితరులు ఉన్నారు.

## మౌనిక-అమర్నాథ్ రెడ్డిల నిశ్చయ తాంబూలాల వేడుకల్లో పాత్రికేయులు.



తల్లాడ, నవంబర్ 01: (ప్రశ్న న్యూస్) తల్లాడ మేజర్ పంచాయితీ ప్రముఖ గోల్డ్ షాప్ మండల అసోసియేషన్ అధ్యక్షులు రాయల గోవిందరావు- మాధవి దంపతుల కుమార్తె డాక్టర్, మౌనిక- డాక్టర్, అమర్ నాథ్ రెడ్డి ల నిశ్చయ తాంబూలాల కార్యక్రమం కల్లూరు పట్టణ నందు వై కే ఆర్ కన్వెన్షన్ హాలు నందు పెద్ద ఎత్తున అతిరథ మహారధుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ నిశ్చయ తాంబూలాల కార్యక్రమంలో భాగంగా తల్లాడ కు చెందిన పాత్రికేయులు, నారపోగు ప్రసాద్, రవి, నరసింహారావు, ప్రేమ్, నూతన వధూవరులకు అక్షింతలు వేసి శుభాకాంక్షలు తెలిపారు.

## అయ్యప్ప స్వామి కీర్తనలతో మారుమోగిన ఆలయ ప్రాంగణం...

**- వందలాదిమంది అయ్యప్ప స్వామి భక్తుల హాజరు...**

**ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన అది నెట్టంబడి మండపం..**



తల్లాడ, నవంబర్ 1 (ప్రశ్నన్యూస్) : మండల పరిధిలోని కిష్టాపురం శ్రీ సీతారామాంజనేయ రామాలయం నందు శ్రీ హరిహర సుత అయ్యప్ప స్వామి భక్త బృందం వారిచే అత్యంత భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా పడిపూజ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. గురు స్వామి సత్యనారాయణ ఆధ్వర్యంలో భజన శ్రీ మల్లికార్జున శర్మ, సత్తుపల్లి బృందం వారిచే భజన కీర్తనలు ప్రత్యేక ఆకర్షణంగా నిలిచాయి. దూరప్రాంత నుంచి వచ్చిన స్వాములకు, భక్తులకు అల్పాహారం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. శ్రీ హరి హరి సుత అయ్యప్ప స్వామి బృందం చే జరిపించిన పూజ, భక్తి పాటలు, కీర్తనలకు నృత్యాలు, ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి,భారీ సంఖ్యలో హాజరైన స్వాములు, భక్తులు కరతాళ ధ్వనులతో స్వామిని కీర్తించడం అత్యంత వైభవంగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో ఇలా సాగరం శ్రీనివాసరావు, ఇలా సాగరం వెంకట్రావు, ఇలా సాగరం శ్రీనివాసరావు, కోడూరు నరసింహారావు, గురు స్వామి సత్యం, చిగుళ్ల తిరుమలరావు, కోడూరు సాయి, ఐఏఎస్ అకాడమీ అధినేత అభిరామ్, విలాసాగరం వెంకటనారాయణ, కోడూరు రాజేశ్వరరావు, వెచ్చబంటి తదితర స్వాములు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బీజేపీ ఆగ్రహం

**- బోయినిపల్లి మండల కేంద్రంలో సీఎం దిష్టిబొమ్మ దహనం యత్నం**

**- విఫలం చేసిన పోలీసులు**

**- సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలతో నిరసన వ్యక్తం**





**బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో చేసిన వ్యాఖ్యలపై బీజేపీ నేతలు తీవ్రంగా స్పందించారు. ముఖ్యమంత్రి పదవికి తగని రీతిలో, భారతీయ జనతా పార్టీని కించపరిచే విధంగా మాట్లాడారని మండల బీజేపీ అధ్యక్షులు పరశురామ్ ఎడపల్లి అన్నారు. ఈ నేపథ్యంలో శనివారం బోయినిపల్లి మండల కేంద్రంలో పరశురాం ఆధ్వర్యంలో సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహన యత్నం చేపట్టగా ఆ ప్రయత్నాన్ని పోలీసులు చేరుకొని విఫలం చేశారు. ఈ సందర్భంగా పరశురాం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎప్పటి నుంచో దేశ ప్రయోజనాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తోందని, ఎన్నికల లాభం కోసం దేశ గౌరవాన్ని దిగజార్చే వ్యాఖ్యలు చేస్తోందని ఆయన విమర్శించారు. "ఒక ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి ఇటువంటి అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదు. రాబోయే రోజుల్లో ఈ విధమైన వ్యాఖ్యలు కొనసాగితే బీజేపీ పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతుంది," అని పరశురామ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా కౌన్సిల్ సభ్యుడు ఉదారి నర్సింహ చారి, మాజీ మండల అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు జివ్వెంతుల శ్రీనివాస్ రెడ్డి, బొంగాని అశోక్ గౌడ్, శరత్ చంద్ర రెడ్డి, రాజూరి కిరణ్, ఐలయ్య, రంజిత్, నవీన్ రజనీకాంత్, భాస్కర్ రెడ్డి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి 44 పై పడ్డ గోతులను మరమ్మత్తులు చేయాలి

## సిపిఎం రాస్తారోకో





మేడ్చల్ (ప్రశ్న న్యూస్) మేడ్చల్ నేషనల్ హైవే 44 పైన పడ్డ గుంతలకు వెంటనే మరమ్మతులు చేయించాలని సిపిఎం ఆధ్వర్యంలో నేషనల్ హైవే మీద రాస్తారోకో నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మేడ్చల్ మండల కార్యదర్శి ఎం.నరేష్ పాల్గొని మాట్లాడుతూ మేడ్చల్ లో ఫ్లై ఓవర్ పనులు ప్రారంభమైనప్పటి నుండి నేషనల్ హైవే మొత్తం గుంతల మయంగా మారిందని ఆరోపించారు. ఈ గుంతలను వెంటనే పూడ్చాల్సిన బాధ్యత నుంచి కాంట్రాక్టర్ తప్పించుకొని నిమ్మకు నిరెత్తినట్లు వ్యవహరిస్తున్నాడని విమర్శించారు , దీన్ని చూసి చూడనట్టుగా ప్రభుత్వ అధికారులు ఉన్నారని ప్రభుత్వం కూడా మాకు ఎలాంటి సంబంధం లేదన్న విధంగా వ్యవహరించడం సరైనది కాదు అని అన్నారు, ఈ గుంతలు ఏర్పడడం వల్ల చాలామంది ద్విచక్ర వాహనాల మీద పోయే వారు గుంతలలో బైకులు స్కిడ్ అయ్యి లారీల క్రింద, బస్సుల క్రింద, హెవీ వెహికిల్స్ క్రింద పడి ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు , ఫ్లై ఓవర్ పనులు ప్రారంభమైనప్పటి నుండి దాదాపు 20 మందికి పైగా ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలను ఎవరు ఆదుకుంటారని సిపిఎం పార్టీ డిమాండ్ చేసింది. కాంట్రాక్టర్ నిమ్మకు నీరేత్తినట్లు వివరిస్తున్నటువంటి సందర్భంలో ప్రభుత్వ జోక్యం చేసుకొని వెంటనే గుంతలకు మరమ్మతులు పనులు చేయించాలి, కానీ ప్రభుత్వం కూడా చోద్యం చూస్తూ ఉండి పోయింది. ప్రాణాలకు విలువ లేకుండా వ్యవహరించడం దుర్మార్గం, అని వెంటనే కాంట్రాక్టర్ గుంతలు పూడ్చాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కాంట్రాక్టర్ లైసెన్లు వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు ఇంతకు ఫ్లైఓవర్ పనులు ఎందుకు నిదానంగా జరుగుతున్నాయని ప్రభుత్వం ఏనాడైనా రివ్యూ చేసిందా అని ప్రశ్నించారు, ఫ్లైఓవర్ పనులు ప్రారంభించేటప్పుడు రోడ్డును వెడల్పు చేసి తరువాత ఫ్లైఓవర్ పనులు ప్రారంభించాలని, కానీ కాంట్రాక్టర్ మాత్రం రోడ్ ను ఎలాంటి వెడల్పు చేయకుండానే ఫ్లైఓవర్ పనులు చేయడం వల్ల ట్రాఫిక్ జామ్ పెరుగుతుందని, ఈ ట్రాఫిక్ వల్ల ఎక్కువ ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మేడ్చల్ మండల నాయకులు డి.నరసింగరావు, ఎ. కొమురయ్య, ఎం.ప్రశాంత్, గా. వెంకటేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.


## సాకేత్ భూసత్వ సమస్యలు పరిష్కారం కావా?

**సాకేత్ బిల్డర్ అక్రమాలకు వ్యతిరేకంగా ధర్నా**




మేడ్చల్ (ప్రశ్న న్యూస్) సాకేత్ బిల్డర్స్ అక్రమాలను నిరసిస్తూ సాకేత్ భూసత్వ విల్లాల యజమానులు ధర్నాకు దిగారు. అనంతరం సచివాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాకేత్ బిల్డర్ చెప్పిన మాయ మాటలకు విల్లాలు కొన్ని మోసపోయామని ఆరోపించారు. ప్రాజెక్టు మొదలై 14 ఏళ్లు గడిచిన సాకేతలో ఇంకా ప్రాథమిక సౌకర్యాలు అందించడంలో విఫలమయ్యారని ఆరోపించారు. హెచ్ఎండిఏ నిబంధనల ప్రకారం ఏ ఒక్క సౌకర్యం లేదని ఆరోపించారు. ఇదేమిటని సాకేత్ బిల్డర్ ను ప్రశ్నిస్తే వెళ్లాలా యజమానులపై తప్పుడు కేసులు బనాయిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఆరోపించారు. 14 సంవత్సరాల కింద ప్రారంభమైన ఈ ప్రాజెక్టు 2022 జూన్లో పూర్తి చేయాల్సిందిగా ఇప్పుడు వరకు ఇంకా పూర్తి కాలేదని హెచ్ఎండిఏ నామ్స్ ప్రకారం సాకేత్ భూసత్వ ఫేస్ వన్ లో సౌకర్యాలు లేవని ఆరోపించారు. క్లబ్ హౌస్ పూర్తికాలేదని, బీటీ రోడ్లు వేయలేదని, ప్రహరి గోడ లేదని ఆరోపించారు. బ్రోచర్లు ఇచ్చిన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టు సమయంలో 22 విల్లాలు మార్ట్ గేజ్ చేసి ప్రాజెక్టు పూర్తి కాకముందే దాదాపు 19 విల్లాలను రిలీజ్ చేసుకోవడంపై అనుమానాలు ఉన్నాయని ఆరోపించారు. ఇకనైనా సాకేత్ భూసత్వ బిల్డర్స్ స్పందించి సౌకర్యాలు కల్పించాలని, తప్పుడు కేసులు పెట్టవద్దని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సాకేత్ భూసత్వ విల్లాల యజమానులు ప్రదీప్ కుమా కృష్ణారెడ్డి, పి సతీష్, వెంకటేశ్వర్లు, సాయికుమార్, సురేష్ అరుణాచలం, సురేష్ కంచర్ల, రామ్ కిషోర్, సుందర్, రాజు, హేమంత్, రవి, చంద్రకాంత్, ఉష, డాక్టర్ అనురాధ, సవిత స్వప్న శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తి కోసం అన్న పై దాడి పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితుడు



మేడిపల్లి(ప్రశ్న న్యూస్) మేడిపల్లి:ఒక్క తల్లి రక్తం పంచుకొని పుట్టిన చెల్లే ఆస్తికోసం తన పై భర్త తన మేనల్లుడు కొంతమంది గుండాలత లతో కలిసి తనపై దాడి చేసి గాయపరిచి చంపుతామంటూ బెదిరించారంటూ బాధితుడు బోరున విలపించాడు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని విష్ణుపురి కాలనీ రోడ్ నెంబర్ 16 లో నివాసముంటున్న ఉసిరివెల్లి అంబాజీ తండ్రి పుల్లయ్య తన ఇంట్లో నిద్రిస్తుండగా తన మేనల్లుడు మోర్తాల దీపక్, చెల్లె మోర్తాల విజయలక్ష్మి, బావ ప్రభాకర్ కొంతమంది గుండాలతో కలిసివచ్చి ఇంట్లోకి చొరపడి నిద్దిస్తున్న తనపై దాడి చేసి గాయపరిచారని, తనను చంపుతామని బెదిరించారని బాధితుడు ఉసిరివెల్లి అంబాజీ మేడిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన చెల్లె విజయలక్ష్మి, బావ ప్రభాకర్, మేనల్లుడు దీపక్ వారు పెట్టిపోసిస్తున్న గుండాలతో ప్రాణహాని ఉందని తనకు రక్షణ కల్పించాలని పోలీసులను కోరారు. ఈ మేరకు పోలీసులు పిర్యాదుపై విచారణ చేసి దాడి చేసిన వారిపై చర్యలు తీసుకుంటామన్నట్లు తెలిపారన్నారు.

## ప్రకృతి వైపరీత్యాలను అడ్డం పెట్టుకొని మాట్లాడుతున్న పుట్టమధు ఖబర్దార్..

**పుట్ట మధు నోరు అదుపులో పెట్టుకోవాలి**

**మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న**



మంథని ( ప్రశ్న న్యూస్) మంథని వ్యవసాయ మార్కెట్లో పుట్ట మధు చేసినటువంటి వ్యాఖ్యలను ఖండిస్తూ శనివారం వ్యవసాయ మార్కెట్ లో కాంగ్రెస్ నాయకులు ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ ప్రెస్ మీట్ లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆయిలి ప్రసాద్, సింగల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న మాట్లాడుతూ...ప్రకృతి వైపరీత్యాలను అడ్డం పెట్టుకొని ఇష్టారాజ్యంగా మా ప్రియతమ నాయకులు మంత్రి శ్రీధర్ బాబు పైన పుట్ట మధు చేసినటువంటి అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నాం.ప్రకృతి వైపరీత్యాలను ఆపడం ఎవరి తరం కాదు ముందస్తు చర్యలలో భాగంగా మార్కెట్లో రైతులకు కావలసినటువంటి ధాన్యం తడవకుండా కవర్లు అందుబాటులో ఉంచామని అన్నారు.గత ప్రభుత్వం రైతులు వరి వేస్తే ఉరి అని మీ అధినేత కేసిఆర్ బహిరంగంగానే తెలపడం జరిగింది. మా ప్రభుత్వం వచ్చినప్పటినుండి ఒక గింజ కోత లేకుండా వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ రైతులకు త్వరితగతిన డబ్బులను వారి అకౌంట్లో జమ చేయడం ద్వారా రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి విషయంలోనూ శ్రీధర్ బాబుని ముందు పెట్టి మాట్లాడడం తగదని వారు ఈ మంథని నియోజక వర్గానికి ఈ రాష్ట్రానికి అభివృద్ధిలో ముందు ఉంచాలని రాత్రి పగలు కష్ట పడుతున్నారని తెలిపారు.బహుజన వాదం బహుజనవాదమని మాట్లాడుతున్నావ్ గత పది సంవత్సరాలు మీ పాలనలో బహుజనులను పట్టించుకున్న దాఖలాలు లేవని మా ప్రభుత్వం వచ్చిన వెంటనే మా నాయకులు శ్రీధర్ బాబు ప్రతి కులానికి, ప్రతి వర్గాని అందరిని ముందు ఉంచాలని వారు అన్ని కులాలకు సంఘ భవనాలు, గాని కమ్యూనిటీ హాల్లో గాని కోట్ల రూపాయలు సాంక్షన్ చేయించడం జరిగిందని అన్నారు. యూరియా కోసం రోడ్లెక్కి ధర్నా చేసి ఏదో సాధించిన అని అనుకుంటున్నావు అదే యూరియా మంథని వెంకటాపూర్ లో నీ ఫామ్ హౌస్ లో పండే వరి ధాన్యాన్ని ఎలా పండించావని వెంకన్న నిలదీశారు.రైతులకు అకాల వర్షాల దృష్ట రెండు కొత్త బాయిలర్లను తీసుకోవడం జరిగింది వాటిని త్వరలోనే ట్రాన్స్ఫారం ఫీడ్ చేసి వాటిని వాడుకలోకి చేసుకుంటామని వాటి ద్వారా రైతులు త్వరితగతన వడ్లను ఆరబెట్టుకొని ధాన్యాన్ని మార్కెట్లో కొనుగోలు చేస్తుందని తెలిపారు. ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని పనిని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో సన్నపు వడ్లకు బోనస్సు ప్రకటించడం జరిగింది ప్రకటించిన వెంటనే రైతులకు క్వింటాల్ కు 500 రూపాయలను బోనస్సు జమ చేయడం జరుగుతుంది.వాటి ద్వారా రైతులు ఎంతో లాభపడుతున్నారని, ఇది రైతు రాజ్యం అని రైతులు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని అన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో కింటాలుకు రెండు నుండి ఐదు కిలోల కోత విధించడం జరిగింది. మిల్లర్లు దళారులు కుమ్మక్కై రైతులను మోసం చేశారని తద్వారా రైతు చాలా నష్టపోవడం జరిగింది ఇవన్నీ ప్రజలందరూ గమనిస్తూనే ఉన్నారని తెలిపారు. ఇంకోసారి మా ప్రియతమ నాయకుడు శ్రీధర్ బాబు పైన అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోమని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్‌కుమార్‌తో కీర్తి?



'మాలిక్' చిత్రంతో ఇటీవల ప్రేక్షకుల ముందుకొచ్చి అలరించాడు బాలీవుడ్ నటుడు రాజ్‌కుమార్ రావు. తాజాగా ఆయన ఆదిత్య నింబాల్కర్ దర్శకత్వంలో ఓ సినిమాలో నటించనున్నట్లు వార్తలొస్తున్నాయి. భారతదేశ విద్యా వ్యవస్థ నేపథ్యంలో తెరకెక్కనున్న ఈ చిత్రంలో రాజ్‌కుమార్‌కి జోడీగా కీర్తి సురేశ్, తాన్య మణిక్తలు నటించనున్నట్లు తెలుస్తోంది. "ఈ చిత్రంలో నటించనున్న ప్రతి ఒక్కరి పాత్ర కీలకమైనది. ముఖ్యంగా తాన్య పాత్ర డిమాండింగ్ వ్యవస్థను నావిగేట్ చేస్తున్న అనేకమంది భారతీయుల స్వరాన్ని ప్రతిబింబిస్తుంద"ని చిత్ర సన్నిహిత వర్గాల సమాచారం. ఈ చిత్రం ప్రస్తుతం విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న విద్యాపరైన ఒత్తిళ్లు, వ్యవస్థాగత సవాళ్లను అన్వేషించనున్నట్లు తెలుస్తోంది. నవంబరులో ఈ సినిమా చిత్రీకరణ ప్రారంభం కానుంది.

# ఆ హీరోయిన్‌ను

## పెళ్లి చేసుకున్న మహేష్ బాబు..

మనసిచ్చి చూడు, శుభస్య శ్రీఘ్రం, వంటి సీరియల్స్‌లో నటించి ఫుల్ పాపులారిటీ దక్కించుకున్న మహేష్ బాబు అందరికీ సుపరిచితమే. ఆయన పలు టీవీ షోస్‌ల్లోనూ కనిపించి ప్రేక్షకుల మనసులు గెలుచుకున్నాడు. ఇక మహేష్ బుల్లితెరపై పలు సీరియల్స్ చేస్తున్న సమయంలోనే సీరియల్ బ్యూటీ సాంద్రా జైచంద్రన్‌తో పరిచయం ఏర్పడింది. వీరిద్దరు మొదట స్నేహంగా ఉన్నప్పటికీ ఆ తర్వాత ప్రేమగా మారడంతో గత కొద్ది కాలంగా కలిసే ఉంటున్నారు. కాగా..కలవారి కోడలు, ముద్దమందారం, శుభస్య శ్రీఘ్రం వంటి సీరియల్స్ చేసిన సాంద్రా కూడా తెలుగులో పాపులారిటీని దక్కించుకుంది. ప్రస్తుతం ఆమె ఆటో విజయశాంతి సీరియల్‌లో హీరోయిన్‌కు అక్క పాత్రలో కనిపిస్తోంది. ఇక 19 ఏళ్ల వయసులోనే



పెళ్లైన సాంద్రా.. తన భర్త మరో అమ్మాయితో రిలేషన్‌లో ఉన్నాడని విడాకులు ఇచ్చేసింది. తర్వాత చేసుకుంటూ.. మహేష్‌తో ప్రేమలో పడింది. వీరిద్దరు పెద్దలను ఒప్పించుకుని ఇటీవల ఎంగేజ్‌మెంట్ కూడా చేసుకున్నారు. కానీ పెళ్లి తేదీ వెల్లడించలేదు. సడెన్‌గా అక్టోబర్ 31న సాంద్రా, మహేష్ బాబు పెళ్లితో ఒక్కటయ్యారు. ఈ లవ్ బర్డ్స్.. కుటుంబం, స్నేహితులు, బుల్లితెర సెలబ్రిటీల సమక్షంలో ఏడడుగులు వేశారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో షేర్ చేయడంతో అవి కాస్త వైరల్ కాగా.. వాటిని చూసిన కొందరు షాక్ అవుతున్నారు. మరికొందరు మాత్రం కంగ్రాట్స్ అంటూ కామెంట్లు పెడుతున్నారు. ఇక సాంద్రా, మహేష్ పెళ్లితో సీరియల్స్‌కు దూరం అవుతారా? లేక మునపటిలా నటిస్తారా? అనేది తెలియాల్సి ఉంది.

## వారందరూ సర్వ నాశనం

# అయిపోతారు..



గత కొద్ది కాలంగా మంచు కుటుంబంలో గొడవలు జరుగుతున్నట్లు పలు వార్తలు వస్తున్నాయి. మంచు మనోజ్, విష్ణుల మధ్య గొడవ కావడంతో ఫ్యామిలీని తిసుకుని మోహన్‌బాబు చిన్న కొడుకు మనోజ్ ఇంటి నుంచి బయటకు వచ్చేశాడు. ఇక మంచు లక్ష్మి తమ్ముడికి సపోర్ట్‌గా ఉంటోంది. తమ్ముళ్లిద్దరు కొట్టుకున్నప్పటికీ సైలెంట్‌గానే ఉంది. మోహన్ బాబు, విష్ణులపై మనోజ్ కేసు కూడా పెట్టగా ఆ తర్వాత కాస్త గొడవలు సర్దుమనగడంతో అంతా మాట్లాడుకుంటున్నట్లు తెలుస్తోంది.ఇదిలా ఉంటే.. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న మంచు లక్ష్మి షాకింగ్ కామెంట్స్ చేసింది. "నా కూతురు ఇంతకు ముందు విష్ణు వాల్ల స్కూల్‌లోనే చదివేది. ఆరు నెలలు వెళ్లాక సడెన్‌గా మాన్పించాను అప్పుడు ఇంట్లో గొడవ జరిగింది. అందరూ తనపై కేరింగ్ చూపించడమే కాకుండా సేవలు చేస్తున్నారు. ఇలాంటి లగ్జరీ లైఫ్ వద్దనే ఆ స్కూల్ మాన్పించి చిన్న స్కూల్‌కి పంపాను.

ఇంట్లోవాళ్లు బాధపడినప్పటికీ తప్పలేదు. వాళ్ల కోసం నా కూతురి భవిష్యత్తును పాడు చేయలేను కదా. అలాగే కొద్ది రోజులుగా వస్తున్న వార్తలకు నేను క్లారిటీ ఇవ్వదలుచుకున్నాను. నేను మనోజ్ 'మిరాయ్' ఈవెంట్లో మాట్లాడినా దాన్ని కట్ చేసి తప్పుగా ప్రచారం చేశారు. విష్ణు గురించి మాట్లాడకపోయినా.. తిట్టినట్లు చిత్రీకరించి థంబ్‌నైల్స్ పెట్టారు. అసలు ఒక కుటుంబాన్ని కలపాలనుకుంటున్నారా? విడదీయాలనుకుంటున్నారా?

# హీరో నాని కోసం హాలీవుడ్ స్టార్..



టాలీవుడ్ ఇండస్ట్రీలో అతి తక్కువ కాలంలో సక్సెస్ అయిన హీరోలు కొద్ది మంది మాత్రమే ఉన్నారు. అలాంటి వారిలో నాని ఒకరు. అసిస్టెంట్ డైరెక్టర్ గా తన కెరీర్ ప్రారంభించిన నాని, నిర్మాతగా అలాగే పాన్ ఇండియా హీరోగా కొనసాగుతున్నారు. అయితే అలాంటి నాని ప్రస్తుతం ది ప్యారడైజ్ సినిమాతో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా వచ్చే ఏడాది మార్చిలో రిలీజ్ కానుంది. శ్రీకాంత్ ఓదెల ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా అనిరుధ్ మ్యూజిక్ కొడుతున్నాడు. సుధాకర్ చెరుకూరి నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఇందులో నాని డ్యూయల్ రోల్ ఉంటుందని చెబుతున్నారు. జడలు వేసుకుని, అత్యంత భయంకరంగా నాని ఈ సినిమాలో కనిపిస్తారని తెలుస్తోంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి రిలీజ్ అయిన టీజర్ కూడా అందర్నీ ఆకట్టుకుంది. ఊర మాస్ భాష ఈ సినిమాలో వాడినట్లు టాలీవుడ్ సర్కిల్స్ లో న్యూస్ వైరల్ గా మారింది. అయితే ఈ సినిమాను ఇంగ్లీష్ తో పాటు స్పానిష్ లో కూడా రిలీజ్ చేయబోతున్నారు. అందుకే అంతర్జాతీయంగా ఈ సినిమాకు పాపులారిటీ రావాలని ఈ చిత్ర బృందం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ సినిమా కోసం ఏకంగా హాలీవుడ్ నటుడిని రంగంలోకి దించుతున్నారట. ఇందులో భాగంగానే ర్యాన్ రేనాల్డ్స్‌ను సినిమాలోకి తీసుకువస్తున్నారట.

# 'మన శంకర వర ప్రసాద్ గారు'

## సెట్స్‌లో స్టార్ ఇండియన్ క్రికెటర్



ప్రముఖ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం 'మన శంకర వర ప్రసాద్ గారు' సినిమాతో ప్రేక్షకులని అలరించటానికి సిద్ధంగా ఉన్నారు. ఈ చిత్రం 2026 సంక్రాంతిలో విడుదల కానుంది. ఇటీవలే విడుదలైన ఈ సినిమాలోని ఫస్ట్ సింగల్ అపారమైన సంచలనం సృష్టించింది. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. తాజాగా ఇప్పుడు ఈ సినిమా సెట్స్ లో ప్రముఖ ఇండియన్ క్రికెటర్ అంబటి రాయుడు కనిపించరు. ఈ విషయాన్ని తెలియజేసేందుకు ప్రొడక్షన్ హౌస్ సోషల్ మీడియాలో చిరంజీవి మరియు అంబటి రాయుడు కలిసి ఉన్న చిత్రాన్ని పోస్ట్ చేసారు. ఈ పిక్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఈ చిత్ర స్క్రిప్ట్‌ను ఎస్ కృష్ణ, జి ఆది నారాయణ సిద్ధం చేసారు. స్టార్ హీరోయిన్ నయనతార ఈ సినిమాలో మహిళా ప్రధాన పాత్రలో నటిస్తుంది. ఈ సినిమాలో విక్టరీ వెంకటేష్, క్యాథెరిన్ తెరాస, షైన్ టామ్ చాకో పాత్రలో నటిస్తున్నారు. భీమ్స్ సెసిరోలియో ఈ చిత్రానికి సంగీత స్వరకర్తగా ఉన్నారు. సుష్మిత కొణిదెల యొక్క గోల్డ్ బాక్స్ ఎంటర్టైన్మెంట్స్ సహకారంతో బిగ్గిని షైన్ స్క్రీన్స్ బ్యానర్‌లో సాహు గారపాటి నిర్మిస్తున్నారు మరియు సమర్పించారు.

## హనుమాన్ దర్శకుడి

# మౌనం బద్దలయ్యేనా



దర్శకుడు ప్రశాంత్ వర్మ మీద సోషల్ మీడియాలో పెద్ద చర్చే జరుగుతోంది. అగ్ర నిర్మాణ సంస్థల నుంచి అడ్వాన్సులు తీసుకుని ఎవరికీ ఎప్పుడు ఏ సినిమా చేస్తాడో సరైన క్లారిటీ ఇవ్వడం లేదని, దీంతో నిర్మాతలు ఆయన మీద మహా గుస్సాగా ఉన్నారని రకరకాల కథనాలు చక్కర్లు కొడుతున్నాయి. హనుమాన్ వచ్చి రెండు సంవత్సరాలవుతున్నా ఇప్పటిదాకా తన డైరెక్షన్ లో కొత్త మూవీ ప్రారంభం కానేలేదు. రన్బీర్ సింగ్, మోక్షజ్ఞతో వేర్వేరుగా ప్లాన్ చేసుకున్న సినిమాలు అర్ధాంతరంగా రద్దు కావడం తన మీద ప్రభావం చూపించింది. జై హనుమాన్, ప్రభాస్ తో మూవీ గురించి ఇప్పటికీ క్లారిటీ లేక ఫ్యాన్స్ వెయిట్ చేస్తున్నారు. ఈ ప్రచారానికి చెక్ పడాలంటే ప్రశాంత్ వర్మ మౌనం బద్దలవ్వాల్సిందే. ఈ మధ్య తను బయట ఈవెంట్లలో పెద్దగా కనిపించడం లేదు. స్వంతంగా స్టూడియో కం ఆఫీస్ సెటప్ చేసుకున్నాక ఎక్కువ శాతం సమయం అక్కడే గడిపేస్తున్నారు. తన పర్యవేక్షణలో రూపొందుతున్న పిసియు యూనివర్స్ సినిమాల పనులు దగ్గరుండి చూసుకుంటున్నారు. వాటిలో మాకాళి అప్డేట్స్ అప్పుడప్పుడు వస్తూనే ఉన్నాయి. జై హనుమాన్ నా నెక్స్ట్ మూవీ అని రిషబ్ శెట్టి కాంతారా ఇంటర్వ్యూలలో చెప్పాడు కానీ ఫలానా టైం, డేట్ అని ఇటు ప్రశాంత్ వర్మ నుంచి అటు మైత్రి నుంచి కానీ ఎలాంటి స్పష్టమైన సమాచారం లేదు. వీలైనంత త్వరగా ప్రశాంత్ వర్మ సైలెన్స్ ని బ్రేక్ చేయడం అవసరం. పెద్ద బ్లాక్ బస్టర్ ఇచ్చి ఉండొచ్చు గాక. కానీ అలాని ఏళ్ళ తరబడి సమయం వృథా చేసుకోవడం కరెక్ట్ కాదు.

# కన్నోదిలి కలనోదిలిని

## అంటున్న అల్లరి నరేష్..



అల్లరి నరేష్ అప్ కమింగ్ థ్రిల్లర్ '12ఎ రైల్వే కాలనీ'. నవంబర్ 21న థియేటర్లలో విడుదల కానున్న ఈ చిత్రంతో నూతన దర్శకుడు నాని కాసరగడ్డ ఇండస్ట్రీకి పరిచయం కాబోతున్నాడు.శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాసా చిట్టూరి నిర్మించారు. ఇక రిలీజ్ సమయం దగ్గరపడుతున్న క్రమంలో ప్రమోషన్స్‌లో జోరు పెంచిన మేకర్స్.. తాజాగా మ్యూజిక్ ప్రమోషన్స్ స్టార్ట్ చేశారు. ఈ సందర్భంగా '12ఎ రైల్వే కాలనీ' నుంచి ఫస్ట్ సింగిల్ 'కన్నోదిలి కలనోదిలిని' విడుదల చేశారు. భీమ్స్ సిసిరోలియో స్వరపరిచిన ఈ ట్రాక్ లవ్ ఫీలింగ్‌ని అందంగా హైలైట్ చేస్తుంది. కాగా.. ఇప్పటికే ఇందులో నుంచి విడుదలైన టీజర్‌లు సినిమాపై అంచనాలు పెంచగా.. ఈ సినిమాతో అల్లరి నరేష్ ఎలాంటి రికార్డ్ క్రియేట్ చేస్తాడో అని క్యూరియాసిటీతో వెయిట్ చేస్తున్నారు ప్రేక్షకులు. కాగా.. ఈ చిత్రంలో డాక్టర్ కామాక్షి భాస్కర్ల, సాయి కుమార్, వైవా హర్ష, గెటప్ శ్రీను, సద్దాం, జీవన్ కుమార్, గగన్ విహారి, అనీష్ కురువిల్లా, మధుమణి తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు.

# యూత్‌ఫుల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్



త్రినాథ్ కటారి హీరోగా, ఆయన స్వీయ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'ఇట్లు మీ ఎదవ'. వెయేళ్ళు ధర్మంగా వర్ధిల్లు అనేది ట్యాగ్ లైన్. సాహితీ అవంచ హీరోయిన్. సంజీవని ప్రొడక్షన్స్ బ్యానర్ పై బళ్లారి శంకర్ నిర్మిస్తున్న యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ ఇది. శుక్రవారం జరిగిన ఈ చిత్ర ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో, దర్శకుడు త్రినాథ్ కటారి మాట్లాడుతూ,'మేము ఒక మంచి సినిమా చేసాం. ఈ సినిమాకి కథే హీరో. ఇందులో నేను ఎదవ అని ఒక క్యారెక్టర్ చేశాను. ఇది ఒక తండ్రీ కొడుకులు కథ, తండ్రీ కూతుర్ల కథ, ఒక అమ్మాయి అబ్బాయి కథ.. ఈ ముగ్గురు మధ్య ఉండే లవ్ స్టోరీ. నిర్మాత బళ్లారి శంకర్ చాలా మంచి వ్యక్తి. పట్నాయక్‌కి ఈ కథ చెప్తున్నప్పుడే ఒక హిట్ సినిమాకి పనిచేయబోతున్నాం అని చెప్పారు. అది చాలా ఆనందాన్నిచ్చింది. ఈ సినిమాలో అందరం మంచి పాత్రలు చేశాం. అందరికీ కనెక్ట్ అయ్యే యూత్‌ఫుల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ఇది. 100% మిమ్మల్ని అందరినీ ఎంటర్టైన్ చేస్తాం' అని తెలిపారు. 'ఈ సినిమా కథ విన్నాను. నాకు బాపు సినిమా చేసే అవకాశం లేకుండా పోయింది. ఈ సినిమా చేస్తే ఆ కోరిక తీరుతుందనే ఫీలింగ్ వచ్చింది. త్రినాత్ డెడికేటెడ్‌గా, ప్యాషనేట్‌గా ఈ సినిమాకి పనిచేశారు. ఈ సినిమాకి టైటిల్ సూచించింది కూడా నేనే. కథ విన్నప్పుడే హిట్ వైబ్ వచ్చింది. ఈ సినిమా చూసిన తర్వాత ఇంతకంటే మంచి టైటిల్ మరొకటి లేదనిపించింది. ఇది యూత్ అందరికీ తెగ నచ్చుతుంది. యూత్ వాళ్ళ పేరెంట్స్‌ని కూడా తీసుకెళ్లి చూపించే సినిమా అవుతుంది. సినిమా క్లైమాక్స్‌లో మీరు ఊహించని అద్భుతమైన కంటెంట్ ఉంటుంది. నటీనటులందరూ అద్భుతంగా చేశారు. ఈ సినిమాకి మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ఇవ్వడంలో చాలా ఎంజాయ్ చేశాను. టెక్నీషియన్స్ అందరూ చాలా అద్భుతమైన వర్క్ ఇచ్చారు' అని మ్యూజిక్ డైరెక్టర్ ఆర్.పి పట్నాయక్ చెప్పారు.

హీరోయిన్ సాహితీ మాట్లాడుతూ,.'చాలా బ్యూటీఫుల్ స్టోరీ ఇది. చాలా మంచి ఎమోషన్స్ ఉంటాయి.

## సామాజిక బాధ్యతతో శ్రమదానం చేసిన
# బోయినిపల్లి పోలీస్ సిబ్బంది

- మన పరిశుభ్రతే మన ఆరోగ్యం
- బోయినిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ : రమాకాంత్





**బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి పోలీసు ఠాణాలో పోలీస్ సిబ్బంది శ్రమదానం నిర్వహించారు. జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశాల మేరకు శనివారం బోయినిపల్లి పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఎస్ఐ రమాకాంత్, తన సిబ్బందితో కలిసి శ్రమదానం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలను శుభ్రపరిచే పనులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రమాకాంత్ మాట్లాడుతూ "పోలీస్ స్టేషన్ పరిసరాలను శుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత. పరిశుభ్రత ఉంటేనే ఆరోగ్యంగా ఉండగలమని, మన పరిశుభ్రతే మన ఆరోగ్యం అని, ప్రజలకు శుభ్రమైన వాతావరణం కల్పించడమే మా లక్ష్యం. పోలీసు సిబ్బందంతా సామాజిక బాధ్యతగా ఇలాంటి శ్రమదాన కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలి" అని తెలిపారు. అలాగే స్టేషన్‌ను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా ప్రజల్లో కూడా పరిశుభ్రతపై అవగాహన పెంపొందుతుందని ఎస్ఐ రమాకాంత్ పేర్కొన్నారు.

# తడిచిన ధాన్యాన్ని ఎలాంటి ఆంక్షలు లేకుండా కొనుగోలు చేయాలి

- బీజేపీ గంగాధర మండలాధ్యక్షులు : పంజాల ప్రశాంత్
- తుఫాన్,అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి - బీజేపీ డిమాండ్



**గంగాధర (ప్రశ్న న్యూస్)** మొంథా తుఫాన్, అకాల వర్షాల ప్రభావంతో గంగాధర మండల పరిధిలో రైతులు తీవ్రంగా నష్టపోయారని, వారిని తక్షణమే ఆదుకోవాలని బీజేపీ గంగాధర మండల శాఖ అధ్యక్షులు పంజాల ప్రశాంత్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఆయన ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు,కార్యకర్తలు నిరసన కార్యక్రమం నిర్వహించి,స్థానిక తహశీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పంజాల ప్రశాంత్ మాట్లాడుతూ వర్షం, తుఫాన్‌ల కారణంగా పంటలు దెబ్బతిన్న రైతులకు తక్షణ సాయం చేయాలని, తేమ ఉన్న ధాన్యాన్ని కూడా ఎటువంటి ఆంక్షలు లేకుండా కొనుగోలు చేయాలని,ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి అవసరమైన మౌళిక వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను పరిష్కరించకపోతే ప్రభుత్వానికి వ్యతిరేకంగా రైతులను కలుపుకొని ఉద్యమం ప్రారంభిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భాజపా మాజీ మండలాధ్యక్షులు కోల అశోక్,కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు తూమ్ నారాయణ, సదాల భాస్కర్, పెంచాల రాములు, రేండ్ల శ్రీనివాస్, వడ్నాల రాజు, ఆకుల మనోహర్ పటేల్, దాసరి ఆంజనేయులు, తాళ్ల రాజశేఖర్, చిందం ఆంజనేయులు, సుంకరి అనిల్, కొమురయ్య, పృథ్వీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల కన్నీళ్లపై కాంగ్రెస్ మౌనం

- మద్యం నోటిఫికేషన్లపై ఉత్సాహం
- ధాన్యం కొనుగోలుపై నిర్లక్ష్యం
- బీజేపీ మండల అధ్యక్షులు : ఎడపల్లి పరశురామ్
- తహశీల్దార్ కు వినతిపత్రం అందజేత



**బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)** రైతులు వరి కోతలు పూర్తి చేసుకొని ధాన్యం విక్రయానికి ఎదురు చూస్తుండగా, ప్రజా ప్రభుత్వం మాత్రం స్పందించకపోవడం దారుణమని బీజేపీ బోయినిపల్లి మండల అధ్యక్షులు ఎడపల్లి పరశురామ్ విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "నెలరోజులుగా వరి కోతలు జరుగుతున్నా కొనుగోలు కేంద్రాల్లో తూకం వేయడం ప్రారంభించకపోవడం రైతుల పట్ల ఘోర నిర్లక్ష్యం. ఇది రైతు ప్రభుత్వం కాదు, రాక్షస ప్రభుత్వం" అని ఆయన మండిపడ్డారు.అకాల వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోయినా కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధి చూపలేదని పేర్కొన్నారు. "మంత్రులు ప్రజా సమస్యల కంటే జూబ్లీహిల్స్ ఉపఎన్నికల రాజకీయాల్లో బిజీగా ఉన్నారు. మద్యం షాపులకు రెండు నెలల ముందే నోటిఫికేషన్ జారీ చేయగలిగిన ప్రభుత్వం, పంట కోతల సమయంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించలేకపోవడం అర్థరహితం" అని ఆయన ఎద్దేవా చేశారు. రైతుల పట్ల నిజమైన దయ ఉంటే వెంటనే ధాన్యం కొనుగోలు ప్రారంభించి, తడిసిన లేదా మొలకెత్తిన ధాన్యాన్ని కూడా ఎలాంటి ఆంక్షలు లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు బీజేపీ నాయకులు శనివారం బోయినిపల్లి తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉదారి నర్సింహ చారి, అమిరిశెట్టి గంగయ్య, రాజూరి కిరణ్, సుంకపాక ప్రభు, అన్నెమల్ల మోహన్ బాబు, సావనపల్లి అనిల్ కుమార్, మాడిశెట్టి విజయ్, సూదుల సాయికుమార్, సింగరి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# అతి వేగమే ప్రమాదానికి కారణమా..!!

- కళాశాలకు వెళ్తున్న విద్యార్థినిల ఆటో బోల్తా..
- సాధన కాలేజి ముగ్గురు విద్యార్థినిలకు తీవ్ర గాయాలు..
- మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం ఆసుపత్రికి తరలింపు..







**జూలూరుపాడు (ప్రశ్న న్యూస నవంబరు 01 :** కళాశాలకు వెళు_న్న ఆటో అదుపుతప్పి బోల్తాపడడంతో ముగ్గురు విద్యార్థినిలకు తీవ్ర గాయాలైన ఘటన శనివారం మండలకేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల్లోకెళితే జూలూరుపాడు మండలపరిధిలోని బేతాళపాడు, మాచినేనిపేటతండా, కొమ్ముగూడెం, సాయిరాంతండా గ్రామాలకు చెందిన ఆరుగురు విద్యార్థినిలు జూలూరుపాడు మండలకేంద్రంలోని సాధన జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రధమ సంవత్సరం చదువుతున్నారు.రోజు లాగానే శనివారం ఉదయం ఆటోలో కళాశాలకు వెళ్తున్నారు. ఈక్రమంలో మండలకేంద్రంలోని సెయింట్‌అంథోని పాఠశాల సమీపంలో ముందు వెళుతున్న ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయి అదుపుతప్పి ఆటో బోల్తాపడింది. ఈ సంఘటనలో ఇంటర్ ప్రధమ సంవత్సరం చదువుతున్న బేతాళపాడుకు చెందిన పాలెపు శరణ్య, మాచినేనిపేటతండాకు చెందిన లకావత్ స్నేహలత, సాయిరాంతండాకు చెందిన బానోత్ నిఖితకు తీవ్ర గాయాలయ్యాయి. ఆటోలో ఉన్న మరో ముగ్గురుకు విద్యార్థినిలకు ఎలాంటి గాయాలు కాలేదు. గాయపడ్డ ముగ్గురు విద్యార్థినిలను స్థానికులు జూలూరుపాడులోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్సలు అందించి తీవ్ర గాయలైన విద్యార్థినిలను మెరుగైన వైద్యాన్ని అందించేందుకు 108 వాహనంలో కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న జూలూరుపాడు పోలీసులు ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి విద్యార్థినిలు వెళ్తున్న ఆటో ప్రమాద వివరాలను నమోదుచేసుకున్నారు. ఆటో డ్రైవర్ అతి వేగంగా నడపడంతోనే ప్రమాదం చోటుచేసుకున్నట్లు ఆటోలో ఉన్న విద్యార్థినిలు పోలీసులకు తెలిపారు. ఆటో డ్రైవర్ను పోలీసులు అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# 30 ఏళ్ల అలుపెరుగని పోరాటం

- అమరుల త్యాగ ఫలితమే ఎస్సీ వర్గీకరణ
- ఈనెల ఎస్సీ వర్గీకరణ విజయోత్సవ సభ, వన భోజనాల కార్యక్రమం
- మాదిగ దండోరా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూసపాటి శ్రీనివాస్



**కొత్తగూడెం (ప్రశ్న న్యూస్)** ఎస్సీ వర్గీకరణ కు 30 యేండ్లగా అలుపెరుగని పోరాటం చేశామని, ఎందరో అమరుల త్యాగ ఫలితంగానే వర్గీకరణ జరిగిందని మాదిగ దండోరా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూసపాటి శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక అంబేద్కర్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాదిగ,మాదిగ ఉపకులాల ఆధ్వర్యంలో ఈనెల ఎస్ సీ వర్గీకరణ విజయోత్సవ సభను, వనభోజనాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ విజయోత్సవ సభకు ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సహా మాదిగ, మాదిగ ఉప కులాలకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొంటారన్నారు. 30 సంవత్సరాల మాదిగల నిర్వీరామ పోరాట ఫలితంగా మాదిగలకు 9 శాతం రిజర్వేషన్ దక్కిందన్నారు. ఇల్లందు క్రాస్ రోడ్ లోని హరిత టూరిజం ప్లాజా వద్ద నిర్వహించబోయే విజయోత్సవ సభలో జిల్లా వ్యాప్తంగా ఉన్న మాదిగ, మాదిగ ఉపకులాల నాయకులు ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అందరు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మాజీ ట్రెజరర్ ఇనిగల మొగిలి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కనుకుంట్ల నిర్మల, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండ రమేష్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మంద సాంబయ్య, దంసలపూడి భాస్కర్, బత్తిని రాజశేఖర్,సోషల్ మీడియా ఇన్చార్జి అల్లూరి సాంబశివరావు, మాదిగ యువసేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాతంగి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బీజేపీ ఆగ్రహం

- బోయినిపల్లి మండల కేంద్రంలో సీఎం దిష్టిబొమ్మ దహనం యత్నం
- విఫలం చేసిన పోలీసులు
- సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలతో నిరసన వ్యక్తం





**బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో చేసిన వ్యాఖ్యలపై బీజేపీ నేతలు తీవ్రంగా స్పందించారు. ముఖ్యమంత్రి పదవికి తగని రీతిలో, భారతీయ జనతా పార్టీని కించపరిచే విధంగా మాట్లాడారని మండల బీజేపీ అధ్యక్షులు పరశురామ్ ఎడపల్లి అన్నారు. ఈ నేపథ్యంలో శనివారం బోయినిపల్లి మండల కేంద్రంలో పరశురాం ఆధ్వర్యంలో సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహన యత్నం చేపట్టగా ఆ ప్రయత్నాన్ని పోలీసులు చేరుకొని విఫలం చేశారు. ఈ సందర్భంగా పరశురాం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎప్పటి నుంచో దేశ ప్రయోజనాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తోందని, ఎన్నికల లాభం కోసం దేశ గౌరవాన్ని దిగజార్చే వ్యాఖ్యలు చేస్తోందని ఆయన విమర్శించారు. "ఒక ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి ఇటువంటి అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదు. రాబోయే రోజుల్లో ఈ విధమైన వ్యాఖ్యలు కొనసాగితే బీజేపీ పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతుంది," అని పరశురామ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా కౌన్సిల్ సభ్యుడు ఉదారి నర్సింహా చారి, మాజీ మండల అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు జివ్వెంతుల శ్రీనివాస్ రెడ్డి, బొంగాని అశోక్ గౌడ్, శరత్ చంద్ర రెడ్డి, రాజూరి కిరణ్, ఐలయ్య, రంజిత్, నవీన్ రజనీకాంత్, భాస్కర్ రెడ్డి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభోత్సవానికి ముస్తాబవుతున్న అంబేద్కర్ కమిటీ హాల్.!

- అంబేద్కర్ భవనాన్ని సందర్శించిన మాదిగ పాత్రికేయులు..



**తల్లాడ నవంబర్ 1, (ప్రశ్నన్యూస్)** మండల కేంద్రంలో తాసిల్దార్ ఆఫీస్ వెనకాల ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కమిటీ హాలు ప్రారంభోత్సవానికి ముస్తాబ్ అవుతున్నది. ఈ అంబేద్కర్ నూతన భవనాన్ని మాదిగ మీడియా మిత్రులు అందరూ కలిసి సందర్శించడం జరిగినది. వివరాల్లోకి వెళ్తే. ఈ అంబేద్కర్ కమిటీ హాల్ రావడానికి ఎంతోమంది ఖుషి పట్టుదలతో ఆనాడు అంబేద్కర్ కమిటీ సభ్యులు ఎంతోమంది అధికారులకు వినతి పత్రాలు ఇచ్చిన సందర్భాలు ప్రతిరోజు అన్నదాన కార్యక్రమాలు వివిధ ఎన్నో ప్రోగ్రాలు కమిటీ సభ్యులు చేసి ఈ భవన నిర్మాణం కోసం ఎంతో మంది దగ్గర వినతి పత్రాలు ఇచ్చిన సందర్భాలు అనేకం అంబేద్కర్ భవనం ఎన్నో సంవత్సరాల నిరీక్షణ తర్వాత నూతన భవనం అందుబాటులోకి తేవడం జరిగినది, ఈ సందర్భంగా కొన్ని విషయాలపై క్షుణ్ణంగా చర్చించారు, మౌలిక వసతులు ఏ విధంగా సమకూర్చుకోవాలి, భవిష్యత్ ప్రణాళిక ఏ విధంగా ఉండాలి, ఈ భవనాన్ని ఏ సందర్భాల్లో ఉపయోగించాలి అనే తదితర అంశాలపై కొద్దిసేపు మీడియా మిత్రులందరూ కలిసి వారి వారి అభిప్రాయాలు తెలియజేశారు. ఈ సందర్శన కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ స్టేట్ ప్రెసిడెంట్ తేల్లూరి చిన్న ఏసు, జర్నలిస్ట్ వార్త ఖమ్మం స్టాపర్ నారపోగు ప్రసాద్, అన్వేషణ స్టాప్ రిపోర్టర్ రవి, జ్యోతి రిపోర్టర్ బోనాసి శ్రీనివాసరావు, ప్రజా ప్రశ్న రిపోర్టర్ నరసింహారావు, ప్రజా ప్రతిభ రిపోర్టర్ ప్రేమ్, అంబేద్కర్ కమిటీ మెంబర్ తడికమల్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అభం శుభం తెలియని పిల్లలతో భిక్షాటన



## హద్దు అదుపులేని బెగ్గింగ్ మాఫియా

- యాచకవృత్తి మాటున అసాంఘిక కార్యకలాపాలు
- మాఫియా కోరల్లో యాచకులు
- చిన్న పిల్లలచే భిక్షాటన చేయిస్తున్న యాఫియా
- కోట్లల్లో టర్నోవర్
- యాచకులకు టార్గెట్ పెట్టి డబ్బు వసూలు చేస్తున్న మాఫియా
- బెగ్గింగ్ మాఫియాపై పోలీసుల ఉధాసీన వైఖరి

**యాచకవృత్తి ఒక వ్యవస్థీకృత మాఫియాగా మారింది. యాచక వృత్తిలో భాగంగా పిల్లలను కిరాయికి తీసుకుని, వారిని యాచించమని బలవంతం చేస్తున్నారు. ఈ మాఫియా యాచకుల నుండి సంపాదించిన డబ్బును సేకరించడం గమనార్హం. ఈ వ్యవస్థను అరికట్టడానికి, కొన్ని రాష్ట్రాల్లో భిక్షాటనపై కఠిన చట్టాలు ఉన్నను వాటిని అమలుకు నోచుకోవడం లేదు. ముక్కుపచ్చలారని అభం, శుభం తెలియని చిన్నారులతో భిక్షాటన చేయిస్తు ఈ బెట్టింగ్ మాఫియా కోట్లు గడిస్తోంది.**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** పసిపిల్లల బాల్యాన్ని, బంగారు భవితను మొగ్గ దశలోనే తుంచేస్తు, ఈ దందా కోసం పసి పిల్లలను దొంగలించే ముఠాలు ఉన్నాయంటే ఈ మాఫియా ఏ స్థాయిలో రాజ్యమేలుతోందో అర్థం చేసుకోవచ్చు. మరి అడ్డు, అదుపు లేకుండా సాగుతున్న ఈ మాఫియా అరికట్టేదెవరనే ప్రశ్నలకు సమాధానాలు దొరకడం లేదు.

### అధికారుల నిర్లక్ష్యం..

నగరంలో భిక్షాటన మాఫియా రాజ్యమేలుతోంది. సిగ్నల్స్ వద్ద దీన స్థితిలో చిన్నారులు అమ్మా, అయ్యా అంటు భిక్షాటన చేస్తుంటే కడుపు తరుక్కుపోతుంది. ఆకలేస్తోంది సారు అంటే కళ్లలో కనికరం పుట్టుకొస్తుంది. అయితే, ఇలా చేసేది వారి కడుపు నింపుకోవడానికి కాదు. బెట్టింగ్ మాఫియా జేబులు నింపడానికి. అనాథలుగా మారో, పేదరికం కారణంగానో రోడ్డున పడి యాచిస్తే అది వేరే కానీ, చిన్నారులను టార్గెట్ చేసుకుని, వారితో భిక్షాటన చేయిస్తే వారి భవితవ్యం ఏమవుతుందనే విషయం గుబులు పుట్టిస్తుంది. పొద్దంతా ఎండకు ఎండి, వానకు తడిస్తు చేసే యాచకవృత్తి లోకి చిన్న పిల్లలను దించితే వారి ఆరోగ్యం ఏమవుతుందన్న మానవత్వం కూడా మరిచి ఎక్కడి నుంచో చిన్నారులను అద్దెకు ఎత్తుకు వచ్చి వారిని యాచకులుగా మారుస్తోంది ఈ బెట్టింగ్ మాఫియా. ఇకపోతే ఈ కణికరం లేని దందాలో మహిళలు కూడా తమ వంతు పాత్ర పోషిస్తు మాఫియా చేతిలో మగ్గిపోతున్నారు. మరి కొందరు మహిళలైతే దందా కోసం చిన్నారులను ఆద్దెకు తెచ్చి భిక్షాటన చేయిస్తుండడం గమనార్హం. చంకన పిల్లతో దీనంగా యాచించే మహిళల దృశ్యాలు నగరంలో ఏ కూడలి వద్ద చూసినా దర్శనం ఇస్తాయి. ఇలా అడుక్కునే వారిలో చాలా మంది నకిలీలే అన్న సంగతి చాలా మందికి తెలియదు. వీరిని ముందుంచి భిక్షం పేరుతో బిజినెస్ చేస్తున్న మాఫియా గురించి విన్నవాళ్లకు యాచక వృత్తి వెనుక ఇంత పెద్ద మాఫియానే ఉందంటే మతి పోవడం ఖాయం. ఈ బెగ్గింగ్ మాఫియా టర్నోవర్ ఏటా ఏకంగా 150 కోట్లపైనే ఉంటుందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే, గతంలో ఇలాంటి దందాలను అరికట్టేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. భిక్షాటన చేస్తున్న పిల్లలను అదుపులోకి తీసుకుని ప్రభుత్వ చిల్డ్రన్స్ హోమ్‌కు తరలించడమే కాకుండ, ఈ నేరాలకు బాధ్యులైన వారిని అరెస్ట్ చేసి కేసులు పెట్టింది. అయితే ఈ మధ్యకాలంలో పోలీసులు సైలెంట్ కావడంతో భిక్షాటన గ్యాంగులు యథేచ్ఛగా పిల్లలతో పలు ప్రాంతాలలో ట్రాఫిక్ జంక్షన్ల వద్ద భిక్షాటన కార్యక్రమాన్ని సాగిస్తున్నాయి. అయితే ఈ బెట్టింగ్ మాఫియా అవసరాల్లో ఉన్నవారిని, ఆపదల్లో ఉన్నవారికి కొంత సొమ్ము అప్పుగా ఇచ్చి యాచక కూలీలుగా మార్చుతుంది. టార్గెట్లు పెట్టి మరీ ఇంత వసూలు చేయాలంటూ వేధిస్తోంది. అంత తేలేకపోతే చిత్ర హింసలు పెడుతున్నారు. నగరంలోని యాచకవృత్తిలో ఉన్న వారిలో 90 శాతం నకిలీ బెగ్గర్లేనని పలు సర్వేల్లో వెల్లడైంది. ఏ దిక్కూ లేకనో, కుటుంబాన్ని పోషించుకునేందుకో అడుక్కునే వారు అతి తక్కువ సంఖ్యలో ఉంటారని సమాచారం. యాచకులుగా పని చేస్తున్న వారిని బెగ్గింగ్ మాఫియా అసాంఘిక కార్యకలాపాలకు సైతం వినియోగిస్తోందని, సుపారీ దాడుల దగ్గరి నుంచి గంజాయి, డ్రగ్స్ విక్రయించడం వరకు చాలా పనులకు వినియోగిస్తోందని తేలింది. బెగ్గింగ్ మాఫియాలో యాచక కూలీలు వారికి అప్పగించిన ప్రాంతాన్ని బట్టి రోజూ 800 నుంచి 1000 వరకు వసూలు చేస్తారు. ముఠా లీడర్లు ఆ సొమ్మును తీసుకుని, రోజూ వంద నుంచి 200ల వరకు యాచకులకు మాత్రమే వారికి ఇస్తారు. ఈ వసూళ్ల టార్గెట్లు, కూలీ మొత్తం కూడా ఒక్కో కూడలికి, పార్కులు, బస్టాండ్లను బట్టి మారుతుంది. మొత్తంగా బెగ్గింగ్ మాఫియాకు ఏటా 100 కోట్ల నుంచి 150 కోట్ల వరకు చిల్లర సమకూరు తోందని సర్వేలు వెల్లడిస్తున్నాయి. సుమారు 10 వేలమంది యాచకులు రోజూ 500 రూపాయల చొప్పున వసూలు చేయడంతో, 50 లక్షలకు పైగా మాఫియాకు ఆదాయం వస్తోందని సమాచారం. ఈ బెగ్గింగ్ మాఫియా ఆగడాలపై ప్రభుత్వం ప్రత్యేకంగా ఫోకస్ పెట్టి బెగ్గర్ రిహాబిలిటేషన్ స్క్వాడ్‌ను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు ప్రభుత్వం ఈ వ్యవహారంపై దృష్టి సారిస్తే సహకరించడానికి సిద్ధంగా ఉన్నామని పలు స్వచ్ఛంద సంస్థలు చెబుతున్నాయి. మరి జనం కోరుతున్నట్టు ఇకనైనా పోలీసులు ఈ బెట్టింగ్ మాఫియాపై దృష్టి సారిస్తారో లేదంటే నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తు బెట్టింగ్ మాఫియా ఆగడాలను చూసి చూడనట్టు వదిలేస్తారో అనే దానికి వేచిచూడాల్సిందే.

### చెల్లికి వాటా ఇవ్వాల్సి వస్తుందని

# గెంటేశారు

## - జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీకి ఒక్కసారి అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) చెల్లికి ఆస్తి ఇవ్వాల్సి వస్తుందనే కారణంతో ఇంట్లో నుంచి గెంటేశారని, అందుకు కవిత కన్నీటి పర్యంతమయ్యారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సొంత చెల్లిని ఇంట్లోంచి పంపిన వ్యక్తి మాగంటి సునీతను బాగా చూసుకుంటారని ఎలా నమ్ముతామని ఆయన ప్రశ్నించారు. ముందుగా కేటీఆర్ తన చెల్లి అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పాలని ఆయన నిలదీశారు. బోరబండలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ఈ ప్రాంత సమస్యల పరిష్కారానికి నవీన్ యాదవ్‌ను గెలిపించాలని కోరారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయని విమర్శించారు. చెల్లికి అన్నం పెట్టని వ్యక్తి చిన్నమ్మ బిడ్డకు బంగారు గాజులు చేయిస్తా అన్నట్లుగా కేటీఆర్ తీరు ఉందని ఎద్దేవా చేశారు.

కేసీఆర్ వేల కోట్ల రూపాయల అక్రమాస్తిలో వాటా ఇవ్వాల్సి వస్తుందని కవితపై కుట్ర చేశారని ఆరోపించారు. తండ్రిని అడ్డం పెట్టుకుని వేల కోట్ల రూపాయలు సంపాదించారని స్వయంగా కవిత చెప్పారని గుర్తు చేశారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానంలో మూడుసార్లు బీఆర్ఎస్ పార్టీకి అవకాశం ఇచ్చారని, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాంత అభివృద్ధి బాధ్యతను తాను తీసుకుంటానని అన్నారు. ఇక్కడికి విజయోత్సవ ర్యాలీకి వస్తామని, పీజేఆర్ బోరబండగా నామకరణం చేస్తామని రేవంత్ రెడ్డి అన్నారు. పీజేఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. జూబ్లీహిల్స్ ప్రాంతానికి అవసరమైన నిధులు ఇస్తామని తెలిపారు.

# తెలంగాణలో రాజకీయ శూన్యత



## జనం బాట పూర్తయ్యాక కవిత యాక్షన్ ప్లాన్

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో కచ్చితంగా రాజకీయ శూన్యత ఉందని జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. కొన్ని పార్టీలను నమ్ముకొని దగాపడ్డం అని ప్రజలు చెబుతున్నారని, తమ ప్రాధాన్యం ప్రజల సమస్యలు తీర్చటమేనన్నారు. ఇప్పుడు ప్రధాన పార్టీలన్నీ జూబ్లీహిల్స్ ఎన్నికలో బిజీగా ఉన్నారని, తాము ప్రజల గొంతుకగా మారుతాం అన్నారు. మొంథా తుపానుతో రైతులు నష్టపోయినా ఎవరూ పట్టించుకుంటలేరు. వరంగల్ నగరం నీటిలో మునిగితే పోరాటం చేయాల్సి పార్టీలు పట్టించుకోలేదు. రెండు పక్షాలు ప్రజల కోసం తిరగటం లేదు, కనుక బాధితుల తరఫున మేం పోరాటం చేస్తాం. జాగృతి రాజకీయ వేదికే. మేము చాలా సందర్భాల్లో రాజకీయాలు మాట్లాడాం. జాగృతి ది తెలంగాణ లైన్. మేం ప్రజల కోసమే పోరాడుతామని కవిత అన్నారు.

### కాంగ్రెస్, బీఆర్ఎస్ వైఫల్యం

ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మికుల చట్టాలు వారి హక్కులను కాలరాస్తున్నాయని, దీనిపై కాంగ్రెస్ మరియు బీఆర్ఎస్ పార్టీలు చేయాల్సినంత స్థాయిలో పోరాటం చేయలేదని కవిత విమర్శించారు. ముఖ్యంగా రాహుల్ గాంధీ రైతు చట్టాల గురించి మాట్లాడినప్పటికీ, కార్మికులకు అన్యాయం చేసే లేబర్ చట్టాల గురించి మాట్లాడకపోవడాన్ని ఆమె ప్రస్తావించారు. రైతు చట్టాలను మార్చగలిగినా, కార్మికులకు అన్యాయం చేసే చట్టాలలో మార్పు రాకపోవడం పట్ల ప్రధాన పార్టీలు దృష్టి సారించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. లెఫ్ట్ పార్టీలు ప్రయత్నించినా వారి శక్తి సరిపోలేదన్నారు. మోదీ కారణంగా కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని, కార్మికుల కోసం పోరాడిన వ్యక్తినని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నిక రావడంతో ఎమర్జెన్సీగా మైనార్టీకి మంత్రి పదవి ఇచ్చారని అన్నారు. అదే ఎమర్జెన్సీలో మైనార్టీల కోసం ఏటా రూ. 2 వేల కోట్లు ఖర్చు చేయాలని, మైనార్టీ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

### విద్య, ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్యలు

ఫీజు రీయింబర్స్ మెంట్ సమస్యపై మండలిలో తాను మాట్లాడిన తర్వాతే ముఖ్యమంత్రి రూ. 700 కోట్లు విడుదల చేశారని కవిత గుర్తుచేశారు. అయితే, ప్రతి నెలా నిధులు విడుదల చేస్తామని చెప్పినా చేయకపోవడం వల్ల సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. ఈ పరిస్థితి వల్ల పేద విద్యార్థులు స్కూల్ మానేసే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. స్కూల్స్, కాలేజీ యాజమాన్యాలు ఆందోళన చేస్తే వారికి మద్దతుగా ఉంటామని, ఆడపిల్లలు చదువు నష్టపోకుండా ఉండేందుకు స్కూల్స్ బంద్ కాకుండా పోరాటం చేస్తామని ప్రకటించారు. బుద్ధి జీవులంతా ఈ పరిస్థితులపై ఆలోచించాలని పిలుపునిచ్చారు.

### రాజకీయ కార్యాచరణ

తనను కొందరు వారి బాణం, వీరి బాణం అని అంటున్నారని, కానీ తాను తెలంగాణ ప్రజల బాణాన్ని అని కవిత స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల సమయంలోనే తమ కార్యాచరణను నిర్ణయిస్తామని చెప్పారు. ప్రస్తుతానికి 'జనం బాట' పూర్తయిన తర్వాత తమ ప్రణాళికను ప్రకటిస్తామని తెలిపారు. హడావుడిగా ప్రకటనలు చేయబోమని, అవసరమైతే మళ్లీ ప్రజల దగ్గరకు వెళ్లి వారి అభిప్రాయాలు తీసుకుంటామని చెప్పారు.

### ఎమ్మెల్సీ రాజీనామా, నియోజకవర్గ పునర్విభజన

తన రాజీనామాను యాక్సెప్ట్ చేయమని తాను కోరినా, స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు ఉంటాయో వారికే అర్థం కావడం లేదని కవిత అన్నారు. రాజీనామా యాక్సెప్ట్ చేస్తే ఆరు నెలల్లోగా ఎమ్మెల్సీని చేయాలనే ఆలోచన వారికి ఉండవచ్చునని అభిప్రాయపడ్డారు. ఛైర్మన్ తన రాజీనామాపై తనతో మాట్లాడకుండా చిట్ చాట్‌లో మాట్లాడుతున్నారని, మరోసారి ఆయనతో మాట్లాడి రాజీనామాను ఆమోదించాలని కోరుతానని తెలిపారు. వచ్చే మూడేళ్లలో చాలా మార్పులు వస్తాయని, ముఖ్యంగా నియోజకవర్గాల పునర్విభజనతో మహిళలకు మేలు జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దీంతో తెలంగాణలో 69 మంది మహిళా ఎమ్మెల్యేలు అయ్యే అవకాశం ఉందని అంచనా వేశారు. బీసీ రిజర్వేషన్లు, సామాజిక తెలంగాణ వీలైనంత త్వరగా పూర్తి కావాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో స్పీకర్ ఇంకా రెండు నెలల సమయం కోరుతున్నారని, ఈ విషయాన్ని సాగదీసే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో తమకు ఎలాంటి స్టాండ్ లేదని స్పష్టం చేశారు. అలాగే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 23 మంది ముఖ్యమంత్రులు అయినప్పటికీ, ఒక్క బీసీ గానీ, మహిళ గానీ ఎందుకు ముఖ్యమంత్రి కాలేదని ప్రశ్నించారు.

### జాగృతి జనం బాటకు అద్భుత స్పందన

'జాగృతి జనం బాట' కార్యక్రమంలో భాగంగా మూడవ జిల్లాగా కరీంనగర్‌లో పర్యటించిన కవితకు ప్రజల నుంచి అద్భుతమైన స్పందన వచ్చిందని తెలిపారు. సామాజిక తెలంగాణ సాధనలో వెనుకడుగు వేయవద్దని ప్రజలు కోరుతున్నారని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 79 ఏళ్లు, స్వరాష్ట్రం తెచ్చుకొని 12 ఏళ్లైనా పరిస్థితిలో మార్పు రాకపోవడం, కనీసం విద్య, వైద్యం కూడా ప్రజలకు అందించలేకపోవడం తన ఆవేదనకు కారణమని చెప్పారు. ఎక్కడికి వెళ్లినా ప్రజలు పదేపదే ఇదే సమస్యను చెబుతున్నారని అన్నారు.

### ఉద్యమ స్ఫూర్తి ఆవశ్యకత

ఆర్టీసీ, సింగరేణి కార్మికులకు నష్టం కలిగించే విధంగా చట్టాలు చేశారని, పోరాడితే తప్ప ఏదీ రానటువంటి పరిస్థితిని తీసుకొచ్చారని విమర్శించారు. మోడీ కార్మికుల విషయంలో నల్ల చట్టాలు తెచ్చినా మనం స్పందించలేదని, మన హక్కులను కాపాడుకోవడానికి తెచ్చుకున్న తెలంగాణలో ఆ పోరాట తత్వం ఎక్కడికి పోయిందని ప్రశ్నించారు. సమసమాజం రావాల్సిన అవసరం ఉందని, సమస్యలు తీరాలంటే పిడికిలి బిగించి ఉద్యమం చేయాలని పిలుపునిచ్చారు. విప్లవాత్మక మార్పు రావాల్సిన అవసరముందని, లేదంటే ఇంకా ఎన్నాళ్లు ఇతర దేశాలలో ఉద్యోగాల కోసం వెళ్లాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫిలిప్పైన్స్ లాంటి చిన్న దేశం కూడా ఎమిరేట్స్‌ను ధిక్కరించి మినిమమ్ వేతన చట్టం చేసిందని, కానీ మన దేశం పట్టించుకోవడం లేదని ఉదహరించారు.

### రిజర్వేషన్లపై పోరాటం

మహిళలు 50 శాతం ఉన్నా అధికారంలో తగిన ప్రాతినిధ్యం లేదని, 50 శాతం మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అంటే ఎవరూ మాట్లాడలేదని గుర్తుచేశారు. అలాగే, 52 శాతం ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అని అంటున్నా ఊరుకుంటున్నామని, ఒక్కసారి ఊరుకుంటే మళ్లీ మాట్లాడే నైతిక హక్కు కోల్పోతామని హెచ్చరించారు. అందరం కలిసి పోరాటం చేస్తేనే మార్పు వస్తుందని పునరుద్ఘాటించారు.

### కరీంనగర్ జిల్లా సమస్యలు, అభివృద్ధి

కరీంనగర్ జిల్లా శాతవాహన రాజులు పాలించిన ప్రాంతమని, ఇక్కడి చిన్న వల్లభుని శాసనం ద్వారానే తెలుగుకు ప్రాచీన హోదా వచ్చిందని కవిత అన్నారు. ఆ శాసనం ఉన్న బొమ్మలమ్మగుట్టను కాపాడటానికి ఎంతో కష్టపడ్డామని గుర్తుచేసుకున్నారు. హుజురాబాద్, మానకొండూరులలో రోడ్లు అధ్వాన్నంగా తయారయ్యాయని, దీనిపై అందరూ ఆలోచించాలని అన్నారు. కరీంనగర్ నుంచి వేములవాడకు వెళ్లే మార్గం దుమ్ముతో నిండిపోయిందని తెలిపారు. ఇక్కడ చేపట్టిన బ్రిడ్జి ఎప్పుడు పూర్తవుతుందో బండి సంజయ్ చెప్పాలని, దీనిపై శ్రద్ధ పెట్టాలని డిమాండ్ చేశారు. కల్వల ప్రాజెక్టు వద్ద మత్తడి కొట్టుకుపోయి మూడేళ్లు గడుస్తున్నా పట్టించుకోవట్లేదని, దీనికి శాశ్వత పరిష్కారం కావాలని, ఇప్పటికే విడుదల చేసిన రూ. 70 కోట్లను తక్షణమే ఇవ్వాలని కోరారు. ఆరగండ్ల, కన్నపూర్ రోడ్లను, గుండ్లపల్లి, గన్నేరు వరం రోడ్డును త్వరగా బాగు చేయించాలని డిమాండ్ చేశారు. కరీంనగర్‌లో ఎయిర్‌పోర్ట్ గురించి ఎవరూ మాట్లాడటం లేదని, నిజామాబాద్‌లో ఎయిర్‌పోర్ట్ కోసం ప్రయత్నం చేశామని, వరంగల్‌లో దాదాపు రానుందని తెలిపారు. కరీంనగర్ నుంచి తిరుపతి, ముంబై, షిర్డీకి రైళ్లు నడపాలని కోరారు.

### ఇప్పుడు నేను ఫ్రీ బర్డ్..

గ్రానైట్ ఆదాయాన్ని ఈ జిల్లా అభివృద్ధికి వినియోగించాల్సిన అవసరముందని, గ్రానైట్ మాఫియాకు వ్యతిరేకంగా పోరాటం చేస్తామని ప్రకటించారు. సహజ వనరులు వాడుకోవడాన్ని వ్యతిరేకించడం లేదని, కానీ 10 మీటర్లు అంటే 100 మీటర్లు తవ్వడానికి మాత్రమే వ్యతిరేకమని స్పష్టం చేశారు. గతంలో తాను కొన్ని బంధనాల్లో ఉండేదానిని, కానీ ఇప్పుడు 'ఫ్రీ బర్డ్'నని, గ్రానైట్ మాఫియాపై పోరాటం చేస్తానని అన్నారు. కరీంనగర్ స్మార్ట్ సిటీ కోసం వెయ్యి కోట్లు కేటాయించినా, ఇప్పటికీ స్మార్ట్ సిటీ అవ్వలేదని విమర్శించారు. ఇక్కడ కనీసం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లేదని, డైరెక్టుగా మానేరులోకి డ్రైనేజీ నీటిని డంప్ చేస్తున్నారని తెలిపారు. స్మార్ట్ సిటీ విషయంలో బీజేపీ ఏం చేస్తుందని ప్రశ్నించారు.

### ఐటీ టవర్, శిల్ప కళాకారులు

ఇక్కడ ఏర్పాటు చేసిన ఐటీ టవర్ లో కంపెనీలు పారిపోయాయని, మంత్రి శ్రీధర్ బాబు దీనిపై దృష్టి పెట్టాలని కోరారు. రామడుగులో ఉన్న శిల్పకళాకారులను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని, వారికి 5 ఎకరాల జాగ ఇవ్వాలని, వారి ఖారా?నాలకు ఉచిత కరెంట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మొంథా తుపాను కారణంగా నష్టపోయిన వరంగల్, ఖమ్మం జిల్లాలే కాకుండా అన్ని జిల్లాల రైతులకు ఎకరాకు రూ. 50 వేలు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. వెల్ఫేర్ హాస్టల్స్‌లో జరుగుతున్న మరణాలు తనను బాధిస్తున్నాయని, గత ఏడాదిన్నర కాలంలో 110 మంది పిల్లలు చనిపోయారని కవిత ఆందోళన వ్యక్తం చేశారు. శ్రీ వర్షిత అనే అమ్మాయి హాస్టల్‌లో చనిపోయిన ఘటనపై ఏం జరిగిందో తెలియాలని, తల్లిదండ్రులు పిల్లలను పంపించాలంటే పరిస్థితులు మారాలని కోరారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఈ విషయాలపై ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588